నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 11 నవంబర్ 2025 14 పేజీలు
సూర్య 19వ వసంతంలోకి


### రైతులకు ఇబ్బందులు రాకుండా

# ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు అండగా ఉండాలి
- కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- కొనుగోలు చేసిన ధాన్యానికి ఎప్పటికప్పుడు డబ్బులు చెల్లించాలి
- మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు
- జిల్లా కలెక్టర్లతో మంత్రుల వీడియో కాన్ఫరెన్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నాలుగు నెలల పాటు ఎండనక వాననక నిద్ర హోరాలు మాని పంటలు పండించిన రైతులకు ఇటీవల తుఫాను పెను విషాదం నింపిందని ఆ విషాదం నుంచి రైతులకు భరోసా కల్పించేందుకు అండగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రైతులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడకుండా జిల్లా కలెక్టర్లు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రులు ఆదేశించారు.సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ (మిగతా 2లో)





### మధ్యాహ్న భోజనం తిని

# 17 మంది విద్యార్థుల అస్వస్థత

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని 17 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరోచనాలు కావడంతో ఉపాధ్యాయులు హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మధ్యాహ్న భోజనంలో పచ్చి పులుసు చారు, అల్చింతకాయ కూర కోడిగుడ్డుతో భోజనం తిన్న వెంటనే విద్యార్థినులకు కడుపు నొప్పి మొదలైంది. తర్వాత వాంతులు, విరోచనాలు కావడంతో ఆందోళ నకు గురయ్యారు. విద్యార్థినుల రోదనలు విన్న ఉపాధ్యాయులు పరిస్థితి గమనించి వారందరిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



ప్రతి రోజు పచ్చి పులుసు చారు, అలచింతకాయ కూర, ఆలుగడ్డ పెడుతున్నారని, వంటలు నాసిరకంగా ఉంటున్నాయని, అపుడు అపుడు పెట్టే కోడిగుడ్డు కూడా వాసన వస్తుందని (మిగతా 2లో)



# చిన్ననీటి పారుదల సర్వే పకడ్బందీగా చేయాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలి
- చిన్ననీటి పారుదల వనరులపై సమీక్ష సమావేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

చిన్న నీటి పారుదల వనరుల సర్వే పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చిన్న నీటి పారుదల వనరుల సర్వే పై డీఆర్డీఓ, వ్యవసాయ, ఈఈ పీఆర్, నీటి పారుదల (మిగతా 2లో)




### టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన

# కేంద్ర మంత్రి బండి సంజయ్

- తన వేతన డబ్బులు నుండి రూ.5,45, 375 చెల్లింపు
- చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

**సూర్య కరీంనగర్**

"మోదీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎగ్జామ్ ఫీజు ను చెల్లిస్తానని ప్రకటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ సోమవారం రోజున కరీంనగర్ జిల్లా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.5,45, 375 మొత్తాన్ని చెల్లించారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, నాయకులు గుజ్జ శ్రీనివాస్‌లు జిల్లా కలెక్టర్ ను కలిసి పరీక్షా ఫీజు మొత్తానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికి ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు ఇటీవల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయం తీసుకొని, ఆమేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ (మిగతా 2లో)



# పెళ్లి చేయడం లేదని తండ్రిని చంపిన కొడుకు



- కర్రతో దాడి
- చికిత్స పొందుతూ మృతి

**సూర్య మెట్‌పల్లి:-**

పెళ్లి చేయడం లేదని తండ్రిని కొడుకు కర్రతో కొట్టి చంపిన సంఘటన పట్టణంలోని దుబ్బవాడ లో జరిగింది. ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని దుబ్బవాడలో ఆదివారం (మిగతా 2లో)

# రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**(మొదటి పేజీ తరువాయి)**

నుంచి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ధాన్యం కొనుగోలు.. పంట నష్టపోయిన రైతులకు అండగా ఉండటం.. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ , జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 1,10,000 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని బాధలో ఇబ్బందుల్లో ఉన్న రైతులకు జిల్లా కలెక్టర్లు అధికారులు అండగా నిలవాలని సూచించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు వరి, పత్తి మొక్కజొన్న సోయా పంటలకు తేమ శాతాన్ని తగ్గించుకొని రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను పొందాలని పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటవెంటనే కొనుగోలు చేపడుతూ డబ్బులు 48 గంటల్లో అందజేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారులు తరచూ కొనుగోలు కేంద్రాల సందర్శిస్తూ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. మౌలిక సౌకర్యాలు వసతులు కల్పన విషయంలో కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ కొనుగోలు సజావుగా సాగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మెటీరియల్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అత్యంత ముఖ్యంగా నవంబర్ నెలలో సజావుగా కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టర్పొలిన్ కవర్లు గన్ని బ్యాగులు ప్యాడి క్లీనర్లు సిద్ధంగా ఉండేలా చూసుకోవాలన్నారు.

**కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి..**

**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు..**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సౌకర్యాలు సరిగా ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం సాయంత్రం మంత్రుల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని వీటిలో అన్ని వసతులు సౌకర్యాలు ఎల్లప్పుడు ఉండేలా చూసుకోవాలన్నారు. నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. టార్పాలిన్ కవర్లు గన్ని బ్యాగులు తాగునీరు ప్యాడి తేమ చూసే మిషన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిస్తే అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు నష్టం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రజనీకాంత్ వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి డిఆర్డిఓ శ్రీధర్ సహకార అధికారి రామానుజ చార్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననీటి పారుదల సర్వే పకడ్బందీగా చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

శాఖ, సెస్, సీపీఓ తదితర శాఖల డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్ల లోపు విస్తీర్ణం ఉన్న జల వనరుల సర్వే మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. ఛార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్వైజర్ గా ఉంటారని, జీపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని తెలిపారు.జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్ కార్యాలయాల్లో తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు ఈ సర్వేపై శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఆర్డీఓ శేషాద్రి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## స్మశాన వాటిక అభివృద్ధి కోసం కలెక్టర్ కు వినతి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పట్టణ మున్సిపల్ పరిధిలోని సుభాష్ నగర్, రంగంపల్లి, విష్ణుపూర్ కాలనీ,ఆదర్శ్ నగర్ ప్రాంతాలకు చెందిన నివాసితులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి, తమ ప్రాంతంలోని మామిడి కుంట స్మశాన వాటికను వెంటనే అభివృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.జిల్లా కోర్టు వెనకాల, మామిడికుంట కట్ట వద్ద ఉన్న సర్వే నంబర్ 271 స్థలాన్ని గత 100 సంవత్సరాలుగా తాము స్మశాన వాటికగా వినియోగిస్తున్నామని స్థానికులు కలెక్టర్‌కు వివరించారు.ఈ స్థలాన్ని రెవెన్యూ అధికారులు ధరణిలో కూడా స్మశాన వాటికగా మార్పు చేశారని,ఇది హిందూ స్మశాన వాటిక అని తెలిపారు.తమ తాతలు ముత్తాతల నుండి స్మశాన వాటికగా వినియోగించుకుంటున్నామని,ఈ స్మశాన వాటిక స్థలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.ప్రస్తుతం ఆ స్మశాన వాటికలో మౌలిక వసతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,ఈ నేపథ్యంలో అభివృద్ధి పనుల్లో భాగంగా స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణం,అంత్యక్రియల నిర్వహణ కోసం గదులు,బోర్ సౌకర్యంతో కూడిన నీటి సరఫరా,వీధి లైట్ల సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ను కోరారు.గతంలో కూడా ఎమ్మెల్యే ని కలిసినప్పుడు వారి ఆదేశాల మేరకు అక్కడ అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారని స్థానికులు ఈ సందర్భంగా గుర్తు చేశారు.అందరూ కలిసి వాడుకునే ఈ స్మశాన వాటిక అభివృద్ధిని వెంటనే చేపట్టాలని ప్రజలు కోరారు.సుమారు 50 మందికి పైగా హాజరైన ఈ బృందం వినతిని ఆలకించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ విషయం ఇప్పటికే తన దృష్టికి వచ్చిందని,వెంటనే మున్సిపల్ కమిషనర్ ని పిలిపించి మాట్లాడతానని,అభివృద్ధి పనులు వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్,రంగంపల్లి, విష్ణుపురీ కాలనీ,ఆదర్శ్ నగర్ ప్రాంతాలకు చెందిన నివాసితులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

**సూర్య - మానకొండూర్ :**

పుట్టిన రోజు వేడుకలలో కొందరు ఆలయాల్లో అన్నదానం చేస్తారు. మరికొందరు పేదలకు పండ్లు, లేదా ఇతర వస్తువులను దానం చేసి వారి పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటారు. అయితే ఓ వ్యక్తి తన పుట్టినరోజు సందర్భంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. మానకొండూర్ మండలం ఊటూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎన్ఆర్టి సెక్యూరిటీ సర్వీసెస్ ఎం.డి పుట్ట రంగస్వామి సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప మాల ధారణ స్వీకరించిన స్వాముల కోసం తన స్వగ్రామంలోని శివాలయం వద్ద నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతు ఈ అన్నదాన కార్యక్రమం స్వాములు ఇరుముడి కట్టుకొని వెళ్లే వరకు 60 రోజులపాటు కొనసాగుతుందన్నారు. గ్రామానికి చెందిన స్వాములే కాకుండా ఇతర గ్రామాలలోని అయ్యప్ప స్వాములు ఇక్కడికి వచ్చి భిక్ష చేయవచ్చని తెలిపారు. స్వాములకు భిక్షతోపాటు, సాయంత్రం అల్పాహారం కూడా ఉంటుందని చెప్పారు. మాల ధరించిన స్వాములే కాకుండా బిక్షాటన చేసుకునేవారు పేదలు ఎవరైనా 60 రోజులపాటు సాగే నిత్య అన్నదానం కార్యక్రమంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూరెళ్ల మొగిలి గౌడ్, సిరిశెట్టి శ్రీనివాస్ గౌడ్, ముదిగంటి తిరుపతి రెడ్డి, స్వాములు,తదితరులు ఉన్నారు.



## మధ్యాహ్న భోజనం తిని 17 మంది విద్యార్థుల అస్వస్థత

**(మొదటి పేజీ తరువాయి)**

తమ పిల్లలు రోజు చెబుతున్నారని విద్యార్థినుల తల్లి దండ్రులు ఆరోపించారు ఉపాధ్యాయులకు పలుమార్లు పిర్యాదు చేసినా పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు మండల విద్యాధికారి ఆసుపత్రికి వచ్చి విచారణ జరిపారు.

## టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**(మొదటి పేజీ తరువాయి)**

రాశారని తెలిపారు. అధికార వర్గాలు తెలియజేసిన ప్రకారం కరీంనగర్ జిల్లాలో 4,847, మంది 10వ తరగతి విద్యార్థులున్నారనీ, వీరందరికీ పరీక్ష ఫీజు కోసం కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ తన వేతన డబ్బులు నుండి రూ.5,45, 375 ల మొత్తాన్ని చెల్లించడం జరిగిందన్నారు. బండి సంజయ్ కుమార్ అందజేసిన మొత్తాన్ని చెక్ రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారేనని, . వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల పరీక్ష ఫీజుల విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తాన్ని భరించి , వారికి చేయూతనిచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

## పెళ్ళి చేయడం లేదని తండ్రిని చంపిన కొడుకు

**(మొదటి పేజీ తరువాయి)**

ఉదయం ఎల్లా గంగా నర్సయ్య (74) పై అతని కొడుకు అన్వేష్ (32) కర్ర తో దాడి చేశాడు. దాడిలో నర్సయ్య కు తీవ్ర గాయాలు కాగా అతనిని స్థానికులు, కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో నిజామాబాద్ లోని ఓ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ మరణించాడు. డిగ్రీ, హెూటల్ మేనేజ్మెంట్ పూర్తి చేసిన అన్వేష్ గత ఐదారు సంవత్సరాల నుండి ఎలాంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈ క్రమంలో తనకు పెళ్లి చేయాలని తండ్రి నర్సయ్య ను తరచుగా అడుగుతుండేవాడు. తండ్రి పెళ్లి సంబంధాలు చూసినప్పటికీ పెళ్లి కుదరకపోవడంతో అన్వేష్ తన తండ్రి పై కక్ష పెంచుకున్నాడు. ఈ క్రమంలో తరచూ గొడవలు జరగగా. ఈ నెల తొమ్మిదవ తేదీ ఆదివారం రోజున పెళ్లి విషయమై మళ్లీ గొడవ జరగగా తండ్రిని చంపాలని ఉద్దేశంతో కర్రతో తలపై బలంగా కొట్టగా రక్త గాయాలతో రక్తపు మడుగుల్లో పడిపోయాడు. ఈ విషయాన్ని అన్వేష్ పట్టణంలోనే నివాసం ఉండే తన బావ ఆరుముళ్ళ నరేష్ కు ఫోన్ చేసి తెలుపగా తన అక్క హారిక, బావ నరేష్ లు సంఘటన స్థలానికి చేరుకొని రక్తపు మడుగుల్లో పడి ఉన్న నర్సయ్య ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మరణించాడు. కాగా గత ఫిబ్రవరి నెలలో అన్వేష్ తల్లి పై దాడి చేసి గొంతును కట్ చేయగా చికిత్స పొంది ప్రాణాపాయం నుండి తప్పించుకోగా అన్వేష్ జైలు కు సైతం వెళ్లివచ్చాడు. మృతుడి చిన్న కూతురు ఆరుముళ్ల హారిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎబివిపి మానవహారం

**సూర్య కరీంనగర్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) కరీంనగర్ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న రూ.8500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎబివిపి నగర కార్యదర్శి యోగేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ విద్యార్థులకు బకాయి ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయక విద్యారంగాన్ని సంక్షోభం లోకి నెట్టిందని విమర్శించారు. పెండింగ్ బకాయిల కారణంగా ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు విద్యార్థులపై అదనపు ఫీజులు వేస్తున్నాయని, ఇది విద్యా వ్యతిరేక ధోరణి అని వ్యాఖ్యానించారు. బకాయిలు వెంటనే చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలను ఎక్కడపడితే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విగ్నేష్, వంశీ, విష్ణు, థామస్, అభి, కోషిక్, మనోజ్, శివ సాయి, నిఖిల్, విగ్నేష్, ప్రశాంత్, ఆకాష్, మురళి, రాజేష్, సాయి కృష్ణ పాల్గొన్నారు.






నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 11 నవంబర్ 2025




# ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో పెట్టవద్దు

### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - ప్రజావాణికి 86 దరఖాస్తులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.మొత్తం 86 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు.



అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు.రెవెన్యూకు 30, డీఆర్డీఓకు 14, హౌసింగ్‌కు 13, డీపీఓకు 8 , ఎస్డీసీ, డీఎంహెచ్ఓ, ఉపాధి కల్పన అధికారికి మూడు చొప్పున, సెస్, డీఏఓకు రెండు చొప్పున, డీసీఎస్ఓ, డీఈఓ, ఏడీ సర్వే, ఎక్సైజ్, జిల్లా రిజిస్ట్రార్, డీవీహెచ్ఓ, గిరిజన సంక్షేమ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని విద్యార్థుల ధర్నా

### - కేజీ పీజీ విద్యాలయం వద్ద కామారెడ్డి -సిద్దిపేట ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన

### - కలెక్టర్ రావాలంటు నినాదాలు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట– లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సోమవారం ఏబీవీపీ నాయకులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. మండల కేంద్రంలోని కేజీపీజీ విద్యాలయం వద్ద కామారెడ్డి– సిద్దిపేట ప్రధాన రహదారిపై సుమారు గంటపాటు బైఠాయించి ఆందోళన చేపట్టారు. కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజురావ్,ఎస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ గోస్లె తిరుపతి లు మాట్లాడుతూ... ఈనెల 13 నుండి డిగ్రీ పరీక్షలు ఉన్నందున రోడ్డు మార్గం లేక విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని, ఏళ్ళు గడుస్తున్నా మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించకపోవడం వల్ల బస్సులు రాక విద్యార్థులు సమయానికి కాలేజీకి చేరుకోవడం లేదన్నారు. పక్కనే ఏర్పాటుచేసిన తాత్కాలిక మట్టి రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయి నెలలు గడుస్తున్న తాత్కాలిక మట్టి రోడ్డు ఏర్పాటు చేయక పోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని మండిపడ్డారు. ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట మండలాల విద్యార్థులు మండల కేంద్రానికి రావాలంటే చుట్టూ కిలోమీటర్ల మేర తిరిగి రావడం వల్ల సమయానికి రాక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లింగన్నపేట నుండి నడుచుకుంటూ మానేరు వాగులో నుండి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కాలేజీకి







రావడం జరుగుతుందని అన్నారు. రోడ్డు మార్గం లేకపోవడంతో కిలోమీటర్ల మేర విద్యార్థులు నడుచుకుంటూ వెళ్లడం వలన విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, తాత్కాలిగా మట్టి రోడ్డు వేసి రాకపోకలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. విద్యార్థులు చేస్తున్న ధర్నా స్థలానికి తహసిల్దార్ మారుతిరెడ్డి చేరుకుని విద్యార్థులకు నచ్చ చెప్పారు. సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. నాలుగు రోజుల్లో తాత్కాలిక మట్టి రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు రావు, ఎస్ఎఫ్ఎస్ గోస్లె తిరుపతి ఏబీవీపీ నాయకులు నాగారపు నాంపల్లి ప్రవీణ్ స్రవంతి డిగ్రీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సైన్స్ శాస్త్రీయ ఆలోచన,సృజనాత్మక, పరిశోధనలు పెంపొందిస్తాయి

### - సైన్స్ ఉపాధ్యాయుడు మహేష్ చంద్ర

### - కేరళ మోడల్ హై స్కూల్లో ఘనంగా ప్రపంచ సైన్స్ దినోత్సవం

**సూర్య, ఇల్లంతకుంట**

విద్యార్థుల్లోసైన్స్ శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మక, పరిశోధన మనస్తాత్వాన్ని పెంపొందిస్తాయని ఇల్లంతకుంట హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయుడు వి. మహేష్ చంద్ర పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్‌లో సైన్స్ ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతగా జిల్లా పరిషత్ పాఠశాల బయో సైన్స్ ఉపాధ్యాయుడు మహేష్ చంద్ర హాజరయ్యారు.అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజ్ఞాన ప్రదర్శన ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, పరిశోధనా మనస్తత్వాన్ని పెంపొందించడంతో శాస్త్రం, జీవితాన్ని మారుస్తూ సమాజ అభివృద్ధికి దారి చూపుతుందని, విద్యార్థులు కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చేయడం ద్వారా దేశ ప్రగతికి తోడ్పడాలని సూచించారు. అలాగే ఈ నెలలో జరగనున్న జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొ నాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు ఆకట్టుకున్నాయని తెలిపారు. ముఖ్యంగా సౌరశక్తి నమూనా, రైతుల పనులను సులభతరం చేసే పరికరాలు, పునరుత్పత్తి శక్తి వనరుల నమూనాలు, పర్యావరణ పరిరక్షణపై ఆవిష్కరణలు ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిన్సీ, నరేష్ రెడ్డి, బాలకృష్ణ, బీజూ, ఘని, ఏబీన్, సుష్మ, దివ్య, రేణుక, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## అయ్యప్ప మాల ధారణలో చందుర్తి భక్తులు

**సూర్య చందుర్తి**



కార్తీక మాసంలో చేపట్టే అయ్యప్ప దీక్షలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 40 మంది భక్తులు సోమవారం రోజున అయ్యప్ప మాల ధరించి స్వామి వారి దీక్ష చేపట్టారు. అయ్యప్ప సేవా సమితి గురు స్వామి మేడిశెట్టి రాజు ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా గూడెం గుట్టపై కొలువై ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ గురు స్వామి చక్రవర్తుల పురుషోత్తమాచారిచే మాలాధారణ గావించి భక్తులు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తిప్పని శ్రీనివాస్, దేవుడు మల్లేశం, షిరిడి మల్లేశం, మర్రి లక్ష్మన్, మార్త మల్లేశం, లింగాల లింగయ్య, రాజూరి సద్గుణ చారి, రాజూరి విష్ణు, మర్రి రాములు, అయ్యప్ప దీక్షాపరులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీకి చెందిన లక్ష్మణ్, రాజేశ్వరి దంపతుల కుమారుడితో ఆర్ అండ్ ఆర్ కాలనీ వేములవాడ చీర్లవంచ గ్రామానికి చెందిన మేకల రమేష్ సమ్మవ్వల కూతురుతో మరికొద్ది సేపట్లో వివాహం జరగనుండగా ఓ గుర్తు తెలియని వ్యక్తి పెళ్లికూతురు మైనర్ అంటూ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌కు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు అందుకున్న అధికారులు వివాహం జరుగుతున్న ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లి వివాహం జరగకుండా ఫంక్షన్ హాల్ కు తాళం వేశారు.అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని,సౌజన్య, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ స్రవంతి వరుడు ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు, అనంతరం వివాహాన్ని నిలిపివేశారు.

## యువకుడికి బార్ అసోసియేషన్ సత్కారం

**సూర్య, వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నమిలిగుండు పల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగపల్లి మల్లేశం కుమారుడు వంగపల్లి మనీ సాయి వర్మ భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకున్నందుకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గుడిసె సదానందం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ సాయి వర్మ 2019-2023 సంవత్సరములో సీఎంఆర్ కాలేజీలో బీటెక్ చదువుతున్న సమయంలో స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ తరపున సమాజ సేవ చేసినందుకు తెలంగాణ రాష్ట్రం తరఫున అవార్డు తీసుకోవడం ఆనందనీయమని, యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి,ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్, విద్యాసాగర్ రావు,జనార్దన్,సుధాకర్ రెడ్డి,అనిల్ కుమార్,నర్సింగరావు, గంగరాజు,గొంటి శంకర్,నరాల శ్రీనివాస్,అంజయ్య,మహేందర్,మనోహర్, శ్రీనివాస్,రాజశేఖర్,పార్లపెల్లి అంజయ్య,అభిలాష్ పాల్గొన్నారు.

## ఎల్లమ్మ గుడికి కుర్చీలు, హైమాస్ లైట్లు వితరణ

**సూర్య ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి తూముకుంట మోహన్‌రెడ్డి, కట్ట నరసింహారెడ్డి, మారుపాక అనిల్‌లు కలిపి 30 కుర్చీలు వితరణగా సోమవారం అందజేశారు. అదే విధంగా మామిడి రాజు, కాసుపాక శంకర్ పరస ఐలయ్య,మూడు మీల్స్ టేబుళ్లు విరాళంగా ఇచ్చారు. అంతేకాక మామిడి రాజు ఎల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేయుటకు రెండు హైమాస్ లైట్లు కూడా విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఇల్లంతకుంట గౌడ సంఘ అధ్యక్షులు కోహెడ రాజయ్య, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అందెశ్రీ మరణం
# తెలంగాణ జాతికి తీరని లోటు

## - అందెశ్రీకి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి - మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అందెశ్రీ మరణం తెలంగాణ జాతికి తీరని లోటని, అందెశ్రీకి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ప్రజాకవి, జానపద వాగ్గేయకారుడు అందెశ్రీ మృతిపై సంతాపం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెసు పార్టీ ఆద్వర్యంలో జీవన్ రెడ్డి అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు.అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ..జననీ జయ కేతనంతోపాటు ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాయి.తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు సాహితీ వేత్తగా, సమాజానికి మాయ మై పోతున్నాడు మనిషన్నవాడు అని పాటలో అంతరించి పోతున్న మానవ విలువలకు అద్దం పట్టేలా రాసి సమాజాన్ని నెలకొల్పారు. అందెశ్రీ రాసిన జయ జయహే గీతాన్ని సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర గీతంగా ప్రకటించారు. అందెశ్రీకి 2014లో రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డ్ కోసం ప్రతిపాదించినప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.అందెశ్రీ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పద్మశ్రీ అవార్డ్ ప్రకటింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.



# భూ వివాదంపై పారదర్శక విచారణ జరపాలి

## - ఆక్రమణ జరిగితే తక్షణమే ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలి
## - జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో వంద కోట్ల భూమి కబ్జా అయ్యిందని వస్తున్నా ఆరోపణలు, పత్రిక కథనలపై అధికార గణం తక్షనమే స్పందించి వివాదంపై పారదర్శక విచారణ జరిపించాలని జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి వెళ్లి అదనపు కలెక్టర్ లతకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వసంత మాట్లాడుతూ గత 70 ఏళ్ల నుండి సమస్య ఉన్న అధికారుల నిర్లక్ష్యం వల్ల వందల కోట్ల ఎకరాల భూమి ప్రభుత్వం నుండి వెళ్లి వ్యక్తుల చేతిలో బంధీ అయ్యిందని విమర్శించారు. జగిత్యాలలోని 138 సర్వే నెంబర్‌లో ఉన్న భూమి విషయం చుస్తే తలా పాపం చేరో పిడికెడు అన్నట్టుగా ఉందని



విమర్శించారు. ప్రజల ఆస్తి ప్రజలకే చెందాలనే కేసీఆర్ స్ఫూర్తితో బీఆర్ఎస్ పక్షాన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఆనాడు అక్రమ నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది ఎవరు? ఈ విషయంపై మున్సిపల్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో సమాధానం చెప్పాలని వసంత డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆస్తిని నిబంధనలకు విరుద్ధంగా ధారాదత్తం చేయడంలో భాగం ఉన్న ప్రతి అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవహారం అంత కిభాల చుట్టే తిరుగుతుందని, కిభాల ప్రతిని ట్రాన్స్ లేట్ చేయించి వాస్తవాలను బయటపెట్టాలన్నారు. విచారణలో భూ అక్రమాలు జరిగితే భూమిని స్వాదీనం చేసుకోవడంతో పాటుగా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వసంత ప్రభుత్వంకు విజ్ఞప్తి చేశారు. ఈ అంశం ఇక్కడితోనే ఆగదని, హై కమాండ్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి వారి సహకారంతో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిని కలిసి విజ్ఞప్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్, నాయకులు శీలం ప్రవీణ్, నాచుపెల్లి రెడ్డి, అనురాధ, నక్క గంగాధర్, రిజ్వాన్, నీలి ప్రతాప్, గంగిపెల్లి వేణు మాధవ్, గాజుల శ్రీనివాస్, మధుకర్, ప్రణయ్, భగవాన్ రాజ్, కోటగిరి మోహన్, నవదీప్, జవీద్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల వల్ల శారీరకంగా, మానసిక అనర్ధాలు

## - సిడిపిఓ వాణిశ్రీ, ఎంపిడిఓ భూమేష్

**సూర్య బీర్పూర్**

చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారన్నారు. బాల్య వివాహాల వలన శారీరకంగా అనేక అనర్ధాలకు కారణం అవుతాయి అని ఐసిడీస్ సిడిపిఓ వాణిశ్రీ, ఎంపిడిఓ భూమేష్‌లు అన్నారు. సోమవారం బీర్పూర్ మండలం లోని అన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీ, పాఠశాలలో బాల్యవివాహాల పై అవగాహన సదస్సు లను ధర్మపురి ప్రాజెక్టు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం, సఖి వన్ స్టాప్ సెంటర్ విభాగల నుండి ఉద్యోగులతో బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థులకి అవగాహన కార్యక్రమం కల్పించి వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిడిపీఓ, ఎంపీడీవోలు మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించి గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930, పోక్సో చట్టం గురించి వివరించారు. బాలల పరిరక్షణ కమిటీ పునర్ధరించడం జరిగింది అని అన్నారు.చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండలంలోని సూపర్వైజర్ శైలజ, పంచాయతీ కార్యదర్శులు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, పాఠశాలల్లోని టీచర్లు, అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, పారామెడికల్ సిబ్బంది, గ్రామ పెద్దలు,మత పెద్దలు, పాఠశాలలోని తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థి విద్యార్థినులు మహిళా సంఘం నాయకులు, కిశోర బాలికలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ స్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలంలోని కొల్వాయి సీతారామస్వామి దేవస్థానానికి నూతన కమిటీ నిర్ణయించడం జరిగింది. రామాలయం ఛైర్మన్‌గా పంతుల లక్ష్మణ్ వైస్ ఛైర్మన్‌గా జెట్టి రాజేషను ఎన్నుకోవడం జరిగింది. కొత్తగా ఎన్నికైన సభ్యులు మండలంలో పురాతనమైన ఎంతో ప్రసిద్ధి చెందిన రామాలయాన్ని అభివృద్ధి చేస్తామని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని చెప్పినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,ఆలయ ప్రధాన పూజారి, తాజా మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని 9వ వార్డు వినాయక నగర్‌లో రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆ కాలనీ వాసులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 33 ఫీట్ల రోడ్డులో ఏ మాత్రం సెట్ బ్యాక్ లేకుండా పలు నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. వీరు రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడంతో రోడ్లు ఇరుకుగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. కావున టౌన్ ప్లానింగ్ అధికారులు ఇచ్చిన అనుమతుల మేరకే ఇండ్ల నిర్మాణాలు కొన సాగించాలని, అందుకు విరుద్ధంగా నిర్మించే ఇండ్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కాలనీ వాసులు బుర్ర సత్య నారాయణ, గంగారం, శేఖర్ పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# అందె శ్రీకి జ్ఞానోదయ ఘన నివాళి...

**సూర్య మెట్‌పల్లి**

తెలంగాణ కవి, గాయకుడు అందెశ్రీ మృతి పట్ల జ్ఞానోదయ డిగ్రీ కళాశాల ఘన నివాళి అర్పించింది. సోమవారం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సంతాప కార్యక్రమంలో జ్ఞానోదయ కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి అందెశ్రీ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అందెశ్రీ తెలంగాణ కవిగా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వ్యక్తి అని, ఆయన రచించిన రచనల ద్వారా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడిందని. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో అందెశ్రీ కృషి మరువలేనిదని, అందెశ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకట్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల సంక్షేమానికి కృషి

**- బార్ కౌన్సిల్ అభ్యర్థి పోలు వెంకట రాజ్ కుమార్**

**సూర్య- సుల్తానాబాద్**

న్యాయవాదుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ సలహామండలి సభ్యుడు పోలు వెంకట రాజకుమార్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశమైన రాజ్ కుమార్ రాబోయే తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికలలో గెలిపించాలని న్యాయవాదులను కోరారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదుల స్టాండింగ్ నిబంధన లేకుండా, వయస్సుతో సంబంధం లేకుండా అందరికీ న్యాయవాదుల సంక్షేమ నిధి ద్వారా



న్యాయవాదుల డెత్ బెనిఫిట్ ను రూ.లు 15 లక్షలు చెల్లించెందుకు, న్యాయవాదులకు ఆరోగ్య భీమా సౌకర్యాన్ని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచేందుకు, 5 సంవత్సరాల లోపు స్టాండింగ్ కలిగిన జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ ఇప్పించేందుకు, న్యాయవాదుల శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి హైకోర్టు ఆవరణలో శాశ్వత భవన నిర్మాణం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని న్యాయవాదులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆలూరి శ్రీనివాసరావు, జి. మోహన్ రెడ్డి, మదూరి ఆంజనేయులు, నల్లవెల్లి రాజయ్య, పదాల శ్రీరాములు, వొద్నాల రవీందర్, జోగుల రమేష్, పదాల అంజయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, ఆవుల శివకృష్ణ, రవికిరణ్, గుడ్ల వెంకటేష్, బొబ్బిలి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి జాతరలో గాయత్రి ఎన్.ఎస్. ఎస్ విద్యార్థుల సేవలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**




పెద్దపల్లి గాయత్రి డిగ్రీ & పి.జి.కళాశాలకు చెందిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు మండలం లోని దేవుని పల్లి లక్ష్మి నరసింహ స్వామి జాతరలో సేవలు అందించారు. పోలీసు శాఖ వారికి సహాయకరంగా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలైన్లు నిర్వహించడం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు. నరసింహ స్వామి ని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు. సి ఐ ప్రవీణ్ కుమార్, కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ జె.రవిందర్ ,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఏ.సమద్, అధ్యాపకబృందం రాజు మరియు ఆమని విద్యార్థుల సేవలు అభినందించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ నృసింహస్వామి రథోత్సవం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని దేవుని పల్లి గ్రామం లోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి రథోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో జరిగే జాతర కు ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఏసీపీ గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో, ఎస్సై మల్లేష్ ల ఆధ్వర్యంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి శంకర్ మాట్లాడుతూ జాతర లో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతు లు కల్పించామని తెలిపారు. భక్తులందరూ స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి ని ఎమ్మెల్యే సతీమణి పావని, కుమార్తె వైష్ణవి లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఈ వో, కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొద్దుపల్లి సదయ్య పాలకవర్గ సభ్యులు శ్రీపతి సుమన్, సతీష్, సురేష్, శ్రీనివాస్, రాజమౌళి, అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, శ్రీకాంత్ చార్యులు గ్రామ ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జేఎన్టీయూ లో ప్రారంభమైన మెకానికల్ ఐటీ వర్క్ షాప్

**సూర్య, సెంటినరీకాలనీ**



మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి మెకానికల్ ఐటీ వర్క్ షాప్ సోమవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరి గే వర్క్ షాప్ ను కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ప్రారంభించారు. కళా శాలకు చెందిన మూడవ సంవత్సరం మెకానికల్ విద్యార్థులు వైజాగ్ కు చెందిన టెకిబోట్ సంస్థ సహాయంతో వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నారు. వర్క్ షాప్ కు హైదరాబాద్, వరంగల్, కొండగట్టు తో పాటు మంథని కళాశాల కు చెందిన 160 మంది విద్యార్థులు హాజరై తమ ప్రాజెక్టులను వివరించా రు. మొదటి రోజున డిస్టెన్స్ మానిటరింగ్, హోమ్ ఆటోమేషన్, రిలే కం ట్రోల్ యూజింగ్ డాచ్ బోర్డు , రిఫ్రిజిరేషన్ సిస్టం, స్మార్ట్ ఫ్యాన్ కంట్రోల్, ట్రూ టెంపరేచర్ మానిటరింగ్ ప్రాజెక్టుల థియరీలను వివరించారు. రెండో రోజున ప్రాజెక్టు మోడల్స్ తయారు చేస్తారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్ పాల్ ఎం.ఉదయ్ కుమార్, కన్వీనర్ శివరామకృష్ణ, ఫ్యాకల్టీ సలహాదారు లు స్వప్న, మధు, టెకిబోట్ సీఈవో వెంకటరెడ్డి, ట్రైనర్స్ జ్యోష్ని, చరణ్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ ఫిరోజ్, ధన్ రాజ్, మేఘన, గోవర్ధన్, త్రిష, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి

**- ఎంఈఓ సిరిమల్ల మహేష్**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**




తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని శ్రీరాం పూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పెద్దంపేట ప్రధానో పాధ్యాయుడు చింతల సుదర్శన్ రెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని, తల్లిదండ్రులు డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లని చదివించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ పొందిన సుదర్శన్ రెడ్డి విద్యారంగంలో చేసిన సేవలను కొనియాడారు. సుదర్శన్ రెడ్డి శేషజీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఎంఈఓ కోరారు. పదవీ విరమణ పొందిన సుదర్శన్ రెడ్డి సేవలను పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లలు, గ్రామస్తులు, పలువురు మెచ్చుకున్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నరేడ్ల సునీత, పీఆర్టీయు నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బంధువులు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పోలుదాసరి

**సూర్య, సెంటినరీకాలనీ**




కమాన్ పూర్ మండల బీసీ సంక్షే మ సంఘం అధ్యక్షు లుగా జూల పల్లి గ్రామానికి చెందిన పోలు దాసరి సాయి కుమార్ ను నియ మించి నట్లు ఆ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ తెలిపారు. ఈ మేరకు కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. నూతన మండల అధ్యక్షులు గా నియ మితులైన సాయి కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీసీల హక్కుల కోసం.. సమస్యల పరిష్కారం కోసం శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొ న్నారు. కమాన్ పూర్ మండలం లో బీసీ సంక్షేమ సంఘం అభ్యున్నతి కోసం పాటుపడుతానని వెల్లడించారు. తనపై ఎంతో నమ్మకంతో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గా నియమించినందుకు, తనకు సహకరించిన బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయి కుమార్ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా నియామకం పట్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## కెనాల్ రోడ్డుకి మరమ్మతులు చేసి పూడిక తీయాలని వినతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



రేగడి మద్దికుంట మెయిన్ డి86 నుండి కొత్తపల్లి ఊర చెరువుకి లింక్ ఉన్నటువంటి 33L కెనాల్ నుకుని ఉన్న రోడ్డు కి మరమ్మతు లు చేసి పూడిక తీయాలని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. కెనాల్ రోడ్డుని మరమత్తులు చేస్తూ కెనాల్ చుట్టూ ఉన్నటువంటి చెట్లు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలసాని లెనిన్, సబ్బు సతీష్, పేర్క నాగరాజు, పల్లె రాజేశం లు ఉన్నారు.

## పెద్దమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మండలం చిన్న బొం కురూ గ్రామంలో పెద్దమ్మ దేవాల యంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్ర మం ఘనంగా నిర్వహించారు. గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పదాల అజయ్ పాల్గొని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అజయ్ గారు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక, సామాజిక ఐక్యతకు దేవాల యాలు ముఖ్యమైన కేంద్రాలుగా ఉంటాయని, ఇటువంటి కార్యక్రమాలు గ్రామ అభివృద్ధికి ప్రేరణనిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు సంజీవ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజు, కాంగ్రెస్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, ఆర్నకొండ సాగర్, దాసరి సతీష్, మూల సత్యం, మల్యాల కరుణాకర్, ముదిరాజు కుల బంధువులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు పంట పొలాలు సందర్శన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని హనుమం తుని పేట గ్రామంలో నాణ్య మైన విత్తనం-రైతుకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు గత ఖరీఫ్ సీజన్లో ఇచ్చినటువంటి నూతన వరి వంగడాలను సాగు చేసినటువంటి రైతుల పొలాలను కూనారం వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర సందర్శించారు. ఈ సందర్భంగా గన్నమనేని తిరుపతి రావు వ్యవసాయ క్షేత్రం లో, రైతులకి, స్వయంగా వరి విత్తనోత్పత్తి మరియు నాణ్యమైన విత్తనం ఎంపిక మరియు పీడపీడలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్ , మండల వ్యవసాయ అధికారిని అలివేణి, ఏఈఓ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలి

**- రోటరీ క్లబ్ సభ్యుడిగా కొనసాగుతున్నందుకు సంతోషంగా ఉంది**

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించేందుకు ఐఎంఏ హాలులో శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్, ఆపి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అండగా నిలిచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 ఏళ్ల క్రితమే గుజరాత్ నుంచి ప్రత్యేక బృందాన్ని జగిత్యాలకు తీసుకువచ్చి సుమారు 250 మంది దివ్యాంగులకు నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయలు వెచ్చించి 55 ట్రై సైకిల్లు, క్యాలిపర్స్, జైపూర్ పుట్స్, ఆర్టిఫిషియల్ హాండ్స్ అందించడం జరిగిందన్నారు ఎంతోమంది మాజీ మంత్రులు సైతం పాల్గొని కార్యక్రమాలను చూసి అభినందించారన్నారు. ప్రభుత్వ సహకారంతో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఈరోజు ఐఎంఏ ఆధ్వర్యంలో దివ్యాంగులకు జైపూర్ పుట్స్ అందించేందుకు కొలతలు తీసుకుని కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. సేవా కార్యక్రమాల్లో జగిత్యాల ఐఎంఏ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అవార్డు అందుకోవడం హర్షనీయమన్నారు. సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ సంస్థల్లో నేను ఇప్పటికీ సభ్యుడిగా కొనసాగుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యేగా ప్రజాసేవలో ఉన్న నాకు ఎంత సంతృప్తిగా ఉందో, సేవా కార్యక్రమాల్లో మేటిగా నిలుస్తున్న సంస్థల్లో సభ్యుడిగా ఉండటం అంతే సంతృప్తినిస్తోందన్నారు. 34 ఏళ్ల క్రితం మెట్పల్లి రోటరీ అధ్యక్షుడిగా తాను ప్రజలకు సేవలందించానని గుర్తు చేశారు. రోటరీ స్వచ్ఛంద సంస్థ అనేది అత్యంత ధనిక దేశంలో పేదవాళ్లకు సాయం చేసేందుకు పురుడు పోసుకుందని, అత్యంత పేదవాళ్లు ఉన్న భారతదేశంలో ఇలాంటి సంస్థలు ఇంకా రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రభుత్వం ద్వారానే అన్ని సాధ్యం కావని, ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగిత్యాలలో గతంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ పార్క్ నిర్మాణంతోపాటు గొల్లపల్లి రోడ్డులో స్మశాన వాటిక, పాత బస్టాండ్ లో హైలాండ్ నిర్మించడం జరిగిందన్నారు. గత కొన్నేళ్లుగా దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందిస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రోటరీకి నిధులు ఎక్కడి నుంచో రావని, తామే సమకూర్చుకుంటూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగులకు అవసరమైన కృత్రిమ అవయవాలు అందించేందుకు ఈరోజు కొలతలు తీసుకోవడం జరుగుతోందని, త్వరలోనే వీరందరికీ కృత్రిమ పరికరాలు తయారు చేయించి అమర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఐఎంఏ ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని, మున్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, నిజామాబాద్ జగిత్యాల రోటరీ క్లబ్ సభ్యులు శ్యామ్ అగర్వాల్, మంచాల కృష్ణ,చారి, కొత్త ప్రతాప్, రాజు, ఐఎంఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ హేమంత్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుధీర్, మునిసిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, జగిత్యాల క్లబ్ కార్యదర్శి ముస్కు రామ్ గోపాల్ రెడ్డి, సిఐ కరుణాకర్, నాయకులు అనిల్, ఎల్ జి రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా నుంచి టీఆర్పీ పార్టీలో చేరికలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా టీఆర్పీ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ టౌన్ ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్ ఆధ్వర్యంలో వివిధ డివిజన్ల నుండి యువత భారీగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికలు నిర్వహించగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ నూతన సభ్యులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హాజరై నూతన సభ్యులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారం సాధించుకోవడం టీఆర్పీ పార్టీ తోనే సాధ్యమైతుందని తెలిపారు. టీఆర్పీ పార్టీ కరీంనగర్ టౌన్ లో ఉన్న అరవై ఆరు డివిజన్లలో పార్టీ బలపడేటట్టు అందరూ కలిసి కృషి చేయాలని సూచన చేశారు. మనమెంతో మనకంత అనే నినాదంతో ప్రజా క్షేత్రంలోకి వెళ్లి అగ్రవర్ణాల దోపిడీని అరికట్టాలని అందుకు గాను మీరంతా పార్టీ సైనికులై కష్టపడాలని తెలిపారు. పార్టీలో చేరిన నూతన సభ్యులు కొంటు తిరుపతి, తుపాకుల శ్రీకాంత్, చుక్కల సత్యనారాయణ, మారుకొండ సందీప్, పెద్ది శ్రీకాంత్, పెద్ది శ్రీధర్, షేక్ మాజీద్ వీరందరూ పార్టీ బలోపేతానికి ముందు వరుసలో ఉండాలని అఖిల్ పాషా సూచన చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు జిల్లా కార్యదర్శి చాంద్ పాషా, టౌన్ ప్రెసిడెంట్ ఆర్షత్, జడగల శ్రీనివాస్, మహబూబ్, శ్రీకాంత్ చారి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు విజయవంతం

**సూర్య కరీంనగర్**



T-SAT, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థుల కోసం జిల్లా స్థాయి వ్యాసరచన, బాలవక్త, క్విజ్ టెస్ట్ ప్రతిభాపాటవ పోటీలు సోమవారం కరీంనగర్ ప్రభుత్వ పురాతన పాఠశాల (జి హెచ్ ఎస్ ఓల్డ్)లో నిర్వహించారు.పోటీలను ప్రారంభించిన ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి భగవంతయ్య మాట్లాడుతూ పిల్లల్లో ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్. సుదర్శనం, జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు.వ్యాసరచన విభాగంలో బి. అక్షిత (జంగపల్లి) మొదటి స్థానం, బి. పూజిత (మొగ్దుంపూర్) రెండో స్థానం, MD అజ్వనాజ్ (చెల్పూర్) మూడో స్థానం సాధించారు.బాలవక్త విభాగంలో D. లక్ష్మీ శ్లోక (ఆసిఫ్ నగర్) మొదటి, కే. గణేష్ (చెల్పూర్) రెండో, ఫౌజియా నిషాత్ (నగునూరు) మూడో స్థానం పొందారు.క్విజ్ టెస్టులో సిహెచ్. శ్రీహర్షిత్ (ఆర్నకొండ) జోనల్ స్థాయికి ఎంపికయ్యాడు.గ్రూప్ క్విజ్‌లో సుశాంత్ టీమ్ తొలి స్థానం, వర్షిత్ టీమ్ రెండో స్థానం సాధించాయి. బహుమతి కార్యక్రమంలో సమగ్ర శిక్ష అకాడమిక్ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు చేశారు. కార్యక్రమ నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, న్యాయనిర్ణేతలు, విద్యాధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలను కూడుపుతున్న పల్లెవాసులు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని సుందరగిరి ఆమ్లెట్ బంజరు పల్లె కు వెళ్ళు రోడ్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు గుంతలమయం లో పడింది, సుందరగిరి నుండి బంజరు పల్లెకు వెళ్లే దారి బీటీ రోడ్డు కొరకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి సంవత్సరం గడుస్తున్నా పట్టించుకునే నాథుడు లేడని ఈ రోడ్డు నిర్మాలన శిలపలకలకే పరిమితమైనది, బంజరు పల్లె నుండి స్కూల్ పిల్లలు కాలేజీ పిల్లలు స్కూల్ బస్సులు వస్తుండగా ఇబ్బందికరంగా మారడంతో, రైతులు ఉదయాన్నే నాలుగు గంటలకు పొలాల కాడికి వెళ్లే వారికి ఇబ్బందికరంగా మారడంతో బండ్ల మీద పోయేవాల్లు బండి స్కిడ్ అయ్యి పడే ప్రమాదం ఉందని,వర్షానికి ఎక్కువ కయ్యలు కొట్టిన ప్రదేశంలో ట్రాక్టర్ బ్లేడు బండితో కయ్యలను పూడ్చి మానవత్వము అనిపించుకున్న బంజరుపల్లె గంధం అశోక్. అధికారులు స్పందించి తారు రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు పల్లెవాసులు కోరుతున్నారు.



## కరీంనగర్ నుండి ప్రారంభమైన శబరిమల మహా పాదయాత్ర తమిళనాడు రాష్ట్రంలోకి అడుగుపెట్టింది

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నుండి ఆరంభమైన శబరిమల మహా పాదయాత్ర ఈరోజుతో తమిళనాడు రాష్ట్రంలోకి అడుగుపెట్టింది. ఇప్పటి వరకు సుమారు 850 కిలోమీటర్లు నడకమార్గంలో పూర్తి చేసిన ఈ భక్తి యాత్ర, ఈ నెల 26వ తేదీన శబరిమల చేరుకుని శ్రీ అయ్యప్ప స్వామివారి దర్శనం చేసుకోనుందని గురుస్వామి హరీష్ తెలిపారు.మొత్తం ఈ యాత్రలో 1450 కిలో మీటర్లు నడిచి, నాలుగు రాష్ట్రాల మీదుగా శబరిమల చేరుకోవడం లక్ష్యంగా ఉన్నదని ఆయన చెప్పారు. ఈ మహా పాదయాత్ర గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో భక్తి పూర్వకంగా కొనసాగుతుందని ఆయన వివరించారు.ఈ యాత్రలో నటరాజ్ గురుస్వామి, బిట్టు గురుస్వామి, శివయ్య గురుస్వామి, సంపత్ గురుస్వామిలతో పాటు సుమారు 80మంది అయ్యప్ప స్వాములు నియమ నిష్ఠలతో పాల్గొంటున్నారు. మార్గమధ్యంలోని ప్రతి గ్రామంలో స్థానిక భక్తులు స్వాములను స్వాగతిస్తూ, అయ్యప్ప నామసంకీర్తనలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు.ఈ మహా పాదయాత్ర ప్రతి అడుగూ “ప్రతి అడుగు శబరిమల వైపు” అనే నినాదంతో భక్తి తరంగాల మధ్య ముందుకు సాగుతోంది.

## అందేశ్రీ మృతి పట్ల సంతాపం

**- రచయిత, జర్నలిస్టు డా. పొన్నం రవిచంద్ర**

**సూర్య కరీంనగర్**



ప్రముఖ కవి, గేయ రచయిత అందేశ్రీ ఆకస్మిక మరణం పట్ల రచయిత, జర్నలిస్టు డా. పొన్నం రవిచంద్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గీతం “జయ జయహే తెలంగాణ“ సృష్టికర్త ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తన ఈ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచింది. అందెశ్రీ నాకు మొదట నేను నంది అవార్డుల జ్యూరీ సభ్యుడిగా ఉన్న సమయంలో ఆయన ఉత్తమ గేయ రచయితగా ఎంపిక చేయడం జరిగింది. అవార్డు అందుకుంటున్న సమయంలో తొలిసారిగా ఆయనతో పరిచయం జరిగింది. ఆ తర్వాత ఎక్కడ కలిసిన నన్ను పెద్దన్న అని పిలిచేవారు. ఇటీవల రవీంద్రభారతిలో జరిగిన ఒక కార్యక్రమంలో అందెశ్రీని సన్మానించే అవకాశం నాకు లభించింది. అలాగే గత నెల 19 వ తేదీన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో అన్నవరం దేవేందర్ కవితా సంపుటి ఆవిష్కరణ సభకు హాజరైన ఆయనతో కలిసి చాలాసేపు మాట్లాడటం జరిగింది. అపుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్న ఆయన ఆకస్మిక మరణం నా మనసును తీవ్రంగా కలచివేసింది. తెలంగాణ రాష్ట్రంలో ఆయన లేని లోటు పూడ్చలేనిది. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు నా సానుభూతి తెలియజేస్తున్నాను అని అన్నారు.

## అద్వితవిద్యార్థులకు 10వ CSKI కప్ 2025 జాతీయ స్థాయిలో ఘన విజయం

**సూర్య కరీంనగర్**



అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను మరోసారి చాటుకున్నారు. ఇటీవల నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ - 10వ CSKI కప్ 2025లో అద్వైత విద్యార్థులు కటా విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలను కైవసం చేసుకున్నారు.సాయి రిష్విక్ 4వ తరగతి– స్వర్ణ పతకం,సాన్వికా 6వ తరగతి– స్వర్ణ పతకం,నిమిషా 5వ తరగతి - రజత పతకం,చైత్ర 4వ తరగతి - కాంస్య పతకం,శ్రీ సహర్ష్ 4వ తరగతి - కాంస్య పతకం,సాత్విక్ 6వ తరగతి– కాంస్య పతకం,దేవాంశ్ 4వ తరగతి - కాంస్య పతకం సాధించారు.ఇవే కాకుండా, 9వ తరగతి విద్యార్థి విశ్వక్ సేన్ మొత్తం పోటీల్లో ఓవర్‌ఆల్ విజేతగా నిలిచి పాఠశాల గర్వకారణమయ్యాడు.చైర్మన్ కొమరయ్య సొగాని, డైరెక్టర్ అనుదీప్ సొగాని, ప్రిన్సిపల్ మాధురి స్వేత, వైస్ ప్రిన్సిపల్ ఎం.దివ్య విజేతలను అభినందించారు. విద్యార్థుల క్రమశిక్షణ, శ్రమ, క్రీడాస్ఫూర్తిని ప్రశంసిస్తూ, శిక్షకులకు,తల్లిదండ్రులకు కూడా వారి సహకారం కోసం కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్‌కు
# జాతీయస్థాయి ఐఐటీ /నీట్ కోచింగ్ సెంటర్ "ఫిట్జీ"

**- ఆవిష్కరించిన ఫిట్జీ హైదరాబాద్ డైరెక్టర్ స్వప్న చల్లంగి**

**సూర్య కరీంనగర్**

జాతీయస్థాయి ఐఐటి- నీట్ వంటి పోటీ పరీక్షలకు దేశంలోనే అత్యుత్తమంగా శిక్షణ ఇచ్చే విద్యాసంస్థ ఫిట్జీని కరీంనగర్‌లో ఫిట్జీ వరల్డ్ స్కూల్ డైరెక్టర్ స్వప్న చొల్లంగి, ఐఐటి కాన్పూర్ అల్యూమిని, ఫిడ్జి అకాడమిక్ డైరెక్టర్ సాయి సుప్రీత్ తో కలిసి ఫిట్జీ కరీంనగర్ డైరెక్టర్ ఎర్రంశెట్టి మునిందర్, ఎస్ఆర్ఆర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డితో కలిసి కరీంనగర్ సెంటర్‌ను హోటల్ మైత్రిలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఐఐటి ఓరియంటేషన్ ప్రోగ్రాం అరిందం పేరుతో విద్యార్థులకు ఐఐటి పోటీ పరీక్షలకు సంబంధించి పూర్తిస్థాయి




అవగాహనా కల్పించారు.కార్యక్రమంలో ఎస్ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతు ఫిట్జీ లాంటి విద్యా సంస్థ కరీంనగర్‌కు రావడం కరీంనగర్ విద్యార్థుల అదృష్టమని విద్యార్థులు సుదూర ప్రాంతాలకు పోకుండా



స్థానికంగానే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. కరీంనగర్ ట్రస్మా నాయకులు పచ్చు నూరి సురేందర్, వేదం శ్రీనివాస్ గౌడ్, గాయత్రి శ్రీనివాస్, విశ్వశాంతి ఆంజనేయులు, లలితా శ్రీనివాస్, లెజెండ్ రాజయ్య, నటరాజ్‌లు ఫిట్జీ జనరల్ మేనేజర్ మహేష్ రెడ్డి సాన్వి కళాశాల ప్రిన్సిపల్ రత్నాకర్, మోహన్ కళాశాల అధ్యాపకులు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు.

## 16వ సారి రాష్ట్ర ఛాంపియన్గా జిల్లా యోగా జట్లు

**సూర్య కరీంనగర్**



ఈనెల 9న అర్ధ రాత్రి ముగిసిన రాష్ట్రస్థాయి యోగా పోటీలలో కరీంనగర్ జిల్లా జట్లు మరోసారి ఛాంపియన్స్‌గా నిలిచారని కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి గుంటి రామకృష్ణలు తెలిపారు.రంగారెడ్డి జిల్లాలోని ఎస్ఎంపి అంతర్జాతీయ పాఠశాల సౌజన్యంతో తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్ మరియు జూనియర్ జిల్లా జట్ల క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి వరుసగా 16వ సారి ఛాంపియన్ షిప్ సాధించి చరిత్ర సృష్టించారని వారు తెలిపారు. జిల్లా జట్లకు కోచ్ మేనేజర్లుగా వావిలాల కిష్టయ్య, పి.మల్లేశ్వరి,పి.స్వరూప చారి,ఏ.ఆనంద కిషోర్లు వ్యవహరించారని వారు తెలిపారు.

## అద్వితీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో బాలల దినోత్సవం

**- ఐదు రోజుల కార్నివల్ వేడుకలు ప్రారంభం**

**సూర్య కరీంనగర్**



అద్వితీ ఇంటర్నేషనల్ స్కూల్ బాలల ఉత్సాహం, సృజనాత్మకత, ఆనంద కాంతులతో కళకళలాడింది. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఐదు రోజుల కార్నివల్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న జుంబా సెషన్, బెలూన్ విడుదల స్వేచ్ఛా భావం, ఆనందం, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచాయి. మొదటి రోజు కార్యక్రమంగా నిర్వహించిన గ్యాలరీ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్లే గ్రూప్ నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు రూపొందించిన థీమ్ ఆధారిత, ఫ్రీ స్టైల్ ఆర్ట్ వర్క్‌లు మొత్తం పాఠశాలను ఓ కళా కాన్వాస్‌లా మలిచాయి.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను ఆస్వాదిస్తూ ఆ కళా ప్రదర్శనలో ఆనందంగా సంచరించారు.చైర్మన్ కొమరయ్య సౌగాని, డైరెక్టర్ అనుదీప్ సౌగాని, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, విద్యార్థుల ఉత్సాహం, సృజనాత్మకతను అభినందించారు.ఈ వేడుక విజయవంతం కావడానికి కృషి చేసిన బోధనా, అబోధనా సిబ్బందిని వారు హృదయపూర్వకంగా ప్రశంసించారు.ఈ వేడుకలలో ఇంకా సినిమా సమయం, పిక్నిక్‌లు, పాట్



లక్‌లు, ప్రదర్శన కళల కార్యక్రమాలు కొనసాగనున్నాయి. అద్వితలో ఈ ఐదు రోజులూ పిల్లల సంతోషం, సృజనాత్మకత, సమైక్యతతో నిండిన ఆనంద వేడుకలుగా నిలవనున్నాయి.

## వివేకానంద విద్యానికేతన్ చిన్నారుల "పిడికెడు బియ్యం

**సూర్య కరీంనగర్**



ఆ పాఠశాలలో చదువుతున్న చిన్నారుల మనసులో మెదలిన చిన్న ఆలోచన,ప్రతి ఒక్కరు "పిడికిలి బియ్యం" తో ఒక పూట వృద్ధులకు భోజనం అందించి, వారితో ముచ్చటించి వారి ముఖాల్లో చిరునవ్వుని నింపారు.వివరాల్లోకి వెళితే స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో 9వ తరగతి చిన్నారులు "పిడికెడు బియ్యం" అనే కార్యక్రమంలో భాగంగా వారి ఇంటి వద్ద నుంచి వారికి తోచినంత బియ్యం, కూరగాయలు తెచ్చి వారే స్వయంగా భోజనాన్ని తయారుచేసి,నగరంలో గల ప్రభుత్వ వృద్ధాశ్రమానికి తీసుకెళ్లి ఒక పూట వృద్ధులకు భోజనాన్ని అందించి, వారిలో ఆనందాన్ని నింపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యాసంస్థల చైర్మన్ కొమరయ్య సౌగాని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి పాఠశాల "పిడికెడు బియ్యం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టి వృద్ధాశ్రమం, అనాధాశ్రమం, ప్రభుత్వాసుపత్రి వంటి వాటిని సందర్శించి వారికి ఒకపూట భోజనాన్ని చిన్నారులే అందించడం నిజంగా హర్షణీయమని,అలాగే బాల్యంలోనే చిన్నారులకు సేవా దృక్పథం, ఔదార్యతను చాటేలా పాఠశాలలో ప్రత్యేకమైన ఇలాంటి కార్యక్రమాలు రూపొందించి చిన్నారుల్లో విద్యతోపాటు, నాయకత్వ లక్షణాలు, సమాజంతో



వారికి గల సంబంధాలను తెలుసుకునే విధంగా, బాధ్యతాయుత పౌరులుగా సమాజానికి రేపటి తరాన్ని అందించేందుకు విద్యానికేతన్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ సాగర్ సర్కార్,ఏవో తుంగాని సంపత్,ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ధ్యాన విద్యార్థి మహా యజ్ఞం

**సూర్య హుజురాబాద్**



ఈ నెల 11వ తేది మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పిరమిడ్ ధ్యానం వ్యవస్థాపకులు బ్రహ్మర్షి పితామహా పత్రీజీ జన్మదినం సందర్భంగా ధ్యాన విద్యార్థి మహా యజ్ఞం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిరమిడ్ యోగ గురువు చింత అనిల్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ తమ చదువులో ముందడుగు వేయాలంటే ఏకాగ్రత అవసరమని, ధ్యానం ద్వారా అది సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 10 నుండి 12 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ధ్యానం వల్ల విద్యార్థులకు కలిగే లాభాలపై డాక్టర్ వేదాంతం శ్రీదేవి వివరిస్తారని, ఇందులో పాల్గొని వివిధ పాఠశాలల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్టు ఆయన అన్నారు.

## గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

**- బొమ్మగాని నాగభూషణం**

**సూర్య కరీంనగర్**




తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో న్యాలపట్ల రాజు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి రాష్ట్ర కో-కన్వీనర్ బొమ్మగాని నాగభూషణం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.నాగభూషణం మాట్లాడుతూ చెట్లపై నుండి పడిపోవడం వల్ల గీతా కార్మికులు మరణాలు, వికలాంగతకు గురవుతున్నారని, వారికి ప్రభుత్వం తక్షణ ఎక్స్ గ్రేషియా చెల్లింపులు చేయాలని, వృత్తి రక్షణకు రక్షణ కవచాలు, పరికరాలు అందించాలని కోరారు. స్కిల్ యూనివర్సిటీలో గీతా వృత్తిదారులకు ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టాలని, ఏజెన్సీ జిల్లాల్లో సొసైటీలు, టీ.ఎఫ్.టీలు ఏర్పాటు చేయాలని, ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ గీతా కార్మికుల సమస్యల పరిష్కారానికి పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో గొడిసెల తిరుపతి గౌడ్, పైడిపల్లి రాజు, బండారుపల్లి తిరుపతి, నేరెళ్ల సదానందం, తాళ్లపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## రంగనాయక యూత్ ఆధ్వర్యంలో సన్మానం

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన చెవుల సందీప్ ఎంబీఏ మార్కెటింగ్లో గోల్డ్ మెడల్ సాధించి నందున,అలాగే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన తాళ్ల పెల్లి భార్గవిని గుండ్లపల్లి గ్రామానికి చెందిన రంగనాయక యూత్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. తాళ్ల పెల్లి భార్గవి ఇంకా పై స్థాయిలో ఆడటానికి ప్రోత్సాహక బహుమతిగా 5000 రూపాయలు అందించడం జరిగింది.

## జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీసీ అభ్యర్థికే మద్దతు

**- బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్**

**సూర్య కొత్తపల్లి**

జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అందరూ ఓటు వేయాలని బిసి అభ్యర్థికే తమ యొక్క మద్దతు సంపూర్ణంగా ప్రకటిస్తున్నామని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీలందరూ ఐక్యంగా ఉండి విజయానికి కృషి చేయాలని కోరారు.

## వర్షాల బీభత్సం...

**- పంట నష్టంతో మనస్తాపం - యువ రైతు ఆత్మహత్య**

**సూర్య జమ్మికుంట రూరల్**



వర్షాల కారణంగా పంటలు నష్టపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం సోమల్లా హరీష్ (28) బిటెక్ చదివాడు, కొన్ని సబ్జెక్టులు మిగిలిపోవడంతో మధ్యలోనే మానేసి తండ్రి సదయ్యతో కలిసి వ్యవసాయం చేస్తున్నాడు. కాగా ఇటీవల కురిసిన వరుస వర్షాల కారణంగా సాగు చేసిన పత్తి, వరి పంట లు నేలపాలయ్యాయి. పంట నష్టపోవడంతో పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాకపోవడంతో హరీష్ అప్పుల పాలయ్యాడు. దీంతో తీవ్ర మనస్థా పానికి గురై నవంబర్ 8న ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయిన హరీష్, సాయంత్రం పొలంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో కనిపిం చాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని జమ్మికుంటలోని విజయ సాయి హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మరణించా డు. హరీష్ తండ్రి సదయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి స్థానిక లోకల్ కోర్టును ఏర్పాటు

**- విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ వేణుగోపాల చారి**

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ టౌన్-1 సబ్ స్టేషన్ (అంబేద్కర్ నగర్ సబ్ స్టేషన్) ప్రాంగణంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి స్థానిక లోకల్ కోర్టును ఏర్పాటు చేసినట్లు TGNPDCL విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ N.V. వేణుగోపాల చారి వెల్లడించారు.ఈ వినియోగ దారుల సదస్సులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల మార్పు, వోల్టేజ్ హెచ్చు/తగ్గులు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ విస్తరణ, లోపాలు ఉన్న మీటర్ల మార్పు, కొత్త సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీ కరణ, సర్వీస్ పేరుమార్పు, అధిక బిల్లుల సవరణ, కేటగిరీ మార్పు, సర్వీస్ రద్దు వంటి అంశాలపై వినియోగదారులు తమ ఫిర్యాదులను వ్రాతపూర్వ కంగా సమర్పించవచ్చని తెలిపారు.ఫిర్యాదులు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు స్వీకరించబడతాయని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని TGNPDCL కోరింది.

# పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన కేంద్రమంత్రి

**- కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు బండి సంజయ్ మోడీ గిఫ్ట్**
**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్ కు చెక్కు అందజేసిన జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి**
**- ఎంపీగా వచ్చే జీతం నుండి విద్యార్థుల ఫీజు చెల్లించిన బండి సంజయ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులందరి పరీక్ష ఫీజును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చెల్లించారు. మోదీ గిఫ్ట్' పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఫీజు చెల్లిస్తానని ఇటీవల కలెక్టర్లకు కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ రాసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సోమవారం కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని జిల్లాల బిజెపి అధ్యక్షులు పరీక్ష ఫీజు చెక్కులను ఆయా జిల్లాల కలెక్టర్లకు అందజేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో 3948 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నారు. ఆయా విద్యార్థుల ఫీజు మొత్తాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ తరఫున రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి చెక్కును జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గరీమ అగర్వాల్ కు అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి బోయిన గోపి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 12 వేల మంది



విద్యార్థినీ, విద్యార్థులు పదో తరగతి చదువుకుంటున్నారన్నారు. వీరిలో కరీంనగర్ జిల్లాలో 4,363, సిరిసిల్ల జిల్లాలో 3948, సిద్దిపేట జిల్లాలో 1013, జగిత్యాల జిల్లాలో 1434, హన్మకొండ జిల్లాలో 690 మంది విద్యార్థులున్నారన్నారు. వీరందరి పక్షాన పరీక్ష ఫీజు మొత్తాన్ని బండి సంజయ్ చెల్లించారని ఆయన వెల్లడించారు. కేంద్ర మంత్రి తరఫున కరీంనగర్ జిల్లాలో చదివే విద్యార్థులు పరీక్ష ఫీజు మొత్తాన్ని బీజేపీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, బోయినపల్లి ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో పార్టీ నేతలు కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి చెక్ రూపంలో అందజేశారు. అట్లాగే సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిని గోపీ ఆధ్వర్యంలో జిల్లా నేతలు గరీమా అగర్వాల్ ను కలిసి చెక్ అందజేశారు. సిద్దిపేట జిల్లా విద్యార్థుల పక్షాన బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, జగిత్యాల, హనుమకొండ జిల్లాల విద్యార్థుల పక్షాన ఆయా జిల్లాల బీజేపీ నేతలు ఆయా కలెక్టర్లను కలిసి పరీక్ష ఫీజు మొత్తాన్ని చెక్ రూపంలో అందజేశారని గోపి వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే కావడం, వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష ఫీజు కూడా చెల్లించలేకపోతున్నారని తెలుసుకున్న బండి సంజయ్ ఈ మేరకు తన వేతనం నుండి ఆ మొత్తాన్ని చెల్లిస్తానని ఇటీవల ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. అతి త్వరలోనే "మోదీ గిఫ్ట్" పేరుతో సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయనున్నారని,వచ్చే ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే 'మోదీ కిట్స్' పేరుతో 1 నుండి 6వ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, జామెట్రీ బాక్స్, పెన్ను, పెన్సిళ్లు, స్టీల్ వాటర్ బాటిల్ ను పంపిణీ చేయనున్నట్లు ఇప్పటికే బండి సంజయ్ ప్రకటించిన విషయం తెలిసిందేనని రెడ్డి బోయిన గోపి గుర్తు చేశారు.

# విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడుతున్న రేవంత్ ప్రభుత్వం

**- జమ్మికుంట పాఠశాల ఘటనపై - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆవేదన**

**సూర్య జమ్మికుంట**



రాష్ట్రవ్యాప్తంగా వరుసగా జరుగుతున్న ఘటనల తో పేద విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా, రేవంత్ ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్రలో ఉందని ఏమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపించారు.జమ్మికుంట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్లో 17 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్ఘటనపై కౌశిక్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందలాది విద్యార్థులు అస్వస్థతకు గురవగా, కొంతమంది నిరపరాధ చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాదం వాస్తవం. అన్నారు విద్యాశా ఖను తన వద్ద ఉంచుకున్న ముఖ్యమంత్రి "నిమ్మకు నీరు ఎత్తినట్టుగా" వ్యవహరిస్తూ విద్యార్థుల ప్రాణాలను బలి తీసుకుంటు న్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షి యల్ పాఠశాలల్లో పరిశుభ్రత లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. ఇటీవల రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న సంఘటన మరువక ముందే మరో విషాదం జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పేద విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడే రేవంత్ రెడ్డి తన వైఫల్యానికి నైతిక బాధ్యత వహించి తక్షణమే గురుకుల పాఠశాల లను అందుకోవాలని అని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్రలేచి, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాల లు రెసిడెన్షియల్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, సురక్షిత భోజన వసతి, వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.పేద పిల్లల భవిష్యత్తు అంధకారంలో మునిగిపోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి లేకపోతే ప్రజల తీర్పు తప్పదని" కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

# జగిత్యాల పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తీసుకొస్తాం

**- పట్టణ అభివృద్ధికి రూ. 62.5 కోట్లు మంజూరు - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం మంచి మాస్టర్ ప్లాన్ తీసుకొచ్చే దిశగా చర్యలు చేపడుతున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ తెలిపారు సోమవారం జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, 40వ వార్డులో గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఈ ఐదారేళ్లలో చేసి చూపించామన్నారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం రూ.62.5 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జగిత్యాల పట్టణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. జగిత్యాల పట్టణానికి వచ్చిన నిధులు కేంద్రం ఇచ్చిందని కొందరు మాట్లాడుతున్నారని, అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద ఈ నిధులు వచ్చాయన్నారు. ఈ మొత్తాన్ని ఏడేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ నిధులకు



సంబంధించి వడ్డీలు 1.5% రాయితీ ఇచ్చినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా వచ్చిన నిధులకు తోడు రాష్ట్ర వాటా కింద ప్రభుత్వం అదనంగా 12.5 కోట్లు మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అభివృద్ధి పనుల విషయంలో కొందరు ఏవేవో మాట్లాడుతున్నారని, ఈ పనులను ఐదు కోట్ల రూపాయల ప్యాకేజీకి తగ్గకుండా 100 కోట్ల రూపాయల ప్యాకేజీకి మించకుండా చేయాల్సి ఉంటుందన్నారు.అన్ని వర్గాల సహకారంతో జగిత్యాల పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ రూపొందిస్తావన్నారు. గతంలో మాస్టర్ ప్లాన్ కు సంబంధించి డ్రాఫ్ట్ ప్లాన్ రాగానే ఫలానా వర్గాలకు అన్యాయం జరుగుతుందని కొందరు ప్రజలను గందరగోళానికి గురి చేసే ప్రయత్నం చేశారన్నారు. ఏ గ్రామాల్లోనైతే రైతుల భూములు పోతాయని చెప్పి వారు రాజకీయాలు చేసినా గత ఎన్నికల్లో నాకు మంచి మెజార్టీ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. మాస్టర్ ప్లాన్ సరిగా లేక పట్టణాలు ఎన్నో మునిగిపోతు న్నాయని, ప్లాన్ అనేది ఖచ్చితంగా ఉండాలన్నారు. స్వాతంత్రం రాక ముందు నుంచే మాస్టర్ ప్లాన్ అనేది ఉందని, జగిత్యాల సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రావాల్సిన అవసరం ఉందన్నారు. జగిత్యాల పట్టణంలో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. నిరుపయోగంగా ఉన్న రైతు బజార్ వినియోగంలోకి తీసుకొచ్చామని, అలాగే బీట్ బజార్ లో రూ.4.5 కోట్లతో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ను నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇ శరన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు శివకేసరిబాబు, కూసరి అనిల్, లైసెట్టి వెంకన్న ఫరూక్, మహేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బావిలో పడి యువకుడి మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామానికి చెందిన సూర శ్యాంరాజ్ (24)అనే యువకుడు ప్రమాదవ శాత్తు బావిలో జారిపడి మృతి చెందినట్లు కాల్వ శ్రీరాం ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శ్యాంరాజ్ ఈనెల 9 న ఆదివారం ఇంటి నుండి బయటకు వెలుతున్నాని తన తమ్ముడు రంజిత్ కు చెప్పి వెల్లాడు. సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. శ్యామ్ రాజ్ కోసం కుటుంబ సభ్యులు వెతికినా జాడతెలియలేదు. తెల్లవారి మల్యాల సమీపంలో పంజాల వెంకటేశ్ వ్యవసాయ బావి వద్ద శ్యాంరాజు చెప్పులు కనిపించాయి. బావిలో పడిపోయినట్లు బావించి బావిలో వెతికారు. సోమవారం పగలు శ్యాంరాజు మృదేహాన్ని బందువులు బయటకు తీశారు. మృతుడి తండ్రి సూర మల్లయ్య విర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృత దేహాన్ని ఫోస్టు మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై వెంకటేశ్ తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సూర్య కరీంనగర్**



సుల్తానాబాద్ పట్టణ తేదీ 09-11-2025 రోజున రాత్రి సుమారు 10.30 గంటలకు అపూర్వ డిగ్రీ కాలేజ్ ప్రాంతంలో ఒక గుర్తు తెలియని మగవ్యక్తి (అందాజు వయస్సు 35-40 సంవత్సరాలు)ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. గాయపడిన అతడిని 108 అంబులెన్స్ సిబ్బంది కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 11.00 గంటలకు మరణించాడు. మృతుడిని ఎవరైనా గుర్తించిన పక్షంలో క్రింది నంబర్లకు సమాచారం ఇవ్వగలరని కరీంనగర్ II టౌన్ సెల్: 8331940593, హెడ్ కానిస్టేబుల్: 8712574215 తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందుల వ్యక్తి ఆత్మహత్య

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం గ్రామానికి చెందిన బోయిని మల్లేశం( 45) ఆర్థిక ఇబ్బందుల వలన తేదీ 5. 11.2025 రోజున పురుగుల మందు తాగినారు. ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తేదీ 10.11.25 రోజున రాత్రి మృతిచెందాడు.మృతుని కుటుంబ సభ్యుల ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభిచామని పోలీసులు తెలిపారు.

## దొంగతనం కేసులో నిందితునికి జైలు శిక్ష

**సూర్య సుల్తానాబాద్ :**

దొంగతనం కేసులో నిందితునికి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ సుల్తానాబాద్ న్యాయమూర్తి దుర్గం గణేష్ సోమవారం తీర్పు ఇచ్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గర్రె పల్లి లోని కెక్కర్ల మధుకు చెందిన ఇంట్లో దొంగతనం చేసి 2 లక్షల రూపాయలు నగదు, అర తులం బంగారం ఎత్తుకెళ్లినట్లు పోలీసులు ఫిర్యాదు చేసాడు. సుల్తానాబాద్ పోలీసులు దొంగతనం చేసిన ఖమ్మంకు చెందిన నిందితుడు గుర్రం కోటేశ్వర్ రావు పట్టుకొని 2024 లో సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రావణ కుమార్ ఐపీసీ 454, 360 సెక్షనల క్రింద కేసు నమోదు చేయగా. ఇట్టి కేసులో సోమవారం విచారణ అధికారి సిఐ సుబ్బారెడ్డి సాక్షులను కానిస్టేబుల్ దేవరాజ్ ద్వారా కోర్టులో ప్రవేశ పెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి. శ్యామ్ ప్రసాద్ రావు వాదనలతో విచారణ జరిపిన అనంతరం గుర్రం కోటేశ్వర్ రావు పై నేరం రుజువు కావడంతో జడ్జి దుర్గం గణేష్ నిందితునికి 18 నెలల జైలు కఠిన శిక్ష, వంద రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు.

## సింగిల్ విండో గోదాం నుండి యూరియా బస్తాలు మాయం.

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని కోనాపూర్ సింగిల్ విండో గోదాం నుండి యూరియా బస్తాలు మాయమైనట్లు ఆలస్యంగా తెలిసింది.శుక్రవారం ఉదయం గోదాం లో యూరియా బస్తాలు చూడగా 18 యూరియా బస్తాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు కార్యనిర్వహణ అధికారిని రమాదేవి తెలిపారు.కాగా ఈ విషయమై సారంగాపూర్ పోలీస్ లకు పిర్యాదు చేయగా ఎంత మంది రైతులు గత వారం యూరియా బస్తాలు తీసుకున్నారో రైతులను పోలీసులు విచారణ చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారుల్లో గల సీసీ ఫుటేజ్ లను పరిశీలించి యూరియా బస్తాల దొంగలను పట్టుకునేందుకు పోలీసు లు ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా ప్రధాన రహదారికి ఇండ్ల మధ్యన ఉన్న సింగల్ విండో గోదాం నుండి యూరియా బస్తాలు మాయమవాదం పట్ల గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

# అభ్యుదయ తాత్విక వచనాల గొంతుక అందెశ్రీ

ప్రముఖ కవి, 'జయ జయ హే తెలంగాణ..' ఉద్యమ గీత రచయిత, డా.అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ అభిమానులకు ఉద్యకారులకు తీవ్ర వేదనను మిగిల్చింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో, కవిగా తన పాటలతో, సాహిత్యంతో, కీలక పాత్ర పోషించిన అందెశ్రీ గారి సాహిత్యం జీవన వికాసానికి,సామాజిక చైతన్యానికి చుక్కాని లాగ నిలబడి ఆధునిక మానవ నడవడికి ఎంతో దోహదం చేసింది. ఒక అనాథగా మొదలైన అందె ఎల్లయ్య జీవితం కవిగా తన వాణిని వినిపిస్తూ అందె శ్రీ గా పేరు పొంది ఏ విధమైన చదువు లేకున్నా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందడమే కాకుండా ఎన్నో విశిష్టమైన పురస్కారాలు వరించిన ఈయనను భారత ప్రభుత్వం అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ పొందే వరకు వారి కవితా ప్రవాహం ప్రజాయోగ్యం..

గొర్ల కాపరిగా జీవిస్తూ పాటలు పాడుతున్న అందెశ్రీ ని శృంగేరి మఠానికి సంబంధించిన స్వామీ శంకర్ మహారాజ్ గారు ఎంతో ప్రోత్సహించారు.ప్రకృతి,సామాజిక స్పృహ లాంటి అంశాలపై ఈయన గేయరచన చేయడమే కాదు  అశువుగా కవిత్వం చెప్పటం అందెశ్రీ గారి ప్రత్యేకత.ప్రముఖ నటుడు నిర్మాత నారాయణ మూర్తి గారి ద్వారా సినీ రంగ ప్రవేశం చేసి 2006లో గంగ సినిమాకు గానూ నంది పురస్కారాన్ని అందుకున్నారు.ఎర్ర



సముద్రం సినిమాలో వారు రాసిన మాయమైపోతుండమ్మా మనిషన్నవాడు అనే పాటతో సామాన్య జనులకు కూడా పరిచయం కావడమే కాకుండా ఆ పాటను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని విశ్వవిద్యాలయాల తెలుగు విషయం రెండో సంవత్సరం సిలబస్ లో చేర్చారు.బతుకమ్మ సినిమా కోసం ఈయన సంభాషణలు కూడా రాసారు.

**- కరీంనగర్ తో అందెశ్రీ అనుబంధం..**

కవులు,ఉద్యమకారులకు నిలయమైన కరీంనగర్ తో అనుబంధం లేని సాహితీవేత్తలు,పోరాట యోధులు లేరనేది మనకు తెలుసు.అదే అనుబంధంతో అందెశ్రీ గారు కరీంనగర్ కవులు రచయితలు అంటే ఎంతో అభిమానాన్ని చూపే వారు తెలంగాణ ఉద్యమ సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక ఏర్పాటు చేసిన కరీంనగర్ కవిత 2012 పుస్తకావిష్కరణకు ముఖ్యతిథిగా తరువాత తెలంగాణ అవతరణ తరువాత 2014 లో ఒకసారి ఎన్నీల ముచ్చట్ల కోసం ఒకసారి వచ్చి వారికి కరీంనగర్ సాహితీ వేత్తలతో అన్న అనుబంధాన్ని ప్రకటించుకున్నారు.

అభ్యుదయ తాత్విక వచనాలతో ప్రతి మనిషి తన అసలు తత్వాన్ని తెలుసుకునే అమూల్యమైన విషయాలు ఎంతో సామాన్యమైన పదాలతో మనకు గొప్ప కవిత్వాన్ని అందించారు.వారి అక్షర చైతన్యం బలహీన వర్గాల బతుకుల్ని ప్రతిబింబిస్తూ ప్రజా వ్యతిరేక శక్తులపై ధిక్కార స్వరమై ప్రతిధ్వనించింది.

ప్రకృతి తన ప్రాణం అని వారి ప్రతి మాటలో పాటలో నడవడిలో ప్రకటించిన అందెశ్రీ ఒక కూలీగా మేస్త్రీ గా జీవన గమనాన్ని సాగిస్తూ అమూల్యమైన పాటలను,కవితలను సృజించి తెలంగాణ మాతృగీతాన్ని అందించిన మహా మనిషి అందెశ్రీ మనకు గర్వకారణం.

జూలై 18, 1961 లో రేబర్తి గ్రామం,మద్దూరు మండలం,సిద్దిపేట జిల్లాలో పుట్టిన అందెశ్రీ తన కలంతో అక్షర సంపద సృష్టించి కవితా ప్రవాహాన్ని తెలంగాణ నలు మూలల ప్రవహింప జేసి ప్రపంచ కవిగా మన గుండెల్లో అభిమానం సంపాదించుకుని నవంబర్ 10 2025 నాడు భౌతికంగా మన నుండి దూరం ఐనా.. తెలంగాణ మాతృగీతంలో మనకు నిత్యం దర్శనమిస్తారు.అందెశ్రీ.

**- కొత్త అనిల్ కుమార్**

**తెలంగాణ రచయితల సంఘం కరీంనగర్**

**సూర్య దిన పత్రిక ప్రత్యేక కథనం)**

# "అక్కయ్య"అనే పేరు ఆ ఉపాధ్యాయురాలికే స్వంతం

## - అశ్రునయనాలతో రిటైర్డ్ ఉపాధ్యాయురాలు కాల్వ లలితాదేవి అంత్యక్రియలు

**సూర్య,కాల్వ శ్రీరాంపూర్**

ఆమె ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయురాలు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని బాలిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలి గా పనిచేశారు.పదవి విరమణ అనంతరం వృద్ధాప్యంతో హైదరాబాద్ లోని తన కుమారుల వద్ద ఉంటున్నారు. ఉపాధ్యాయులు అంటే భయభ్రాంతుల్లో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో ఆప్యాయతగా అందరితో కలిమిడిగా "అక్కయ్య" నోటి నిండా విద్యార్థులతో పిలిపించు కొని ఉపాధ్యాయురాలు వృత్తికే వన్నెతెచ్చిన కాల్వ లలితా దేవి రెడ్డి (91) ఆదివారము హైదరాబాదులో కన్నుమూశారు. ప్రాథమిక బాలిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలిగా పనిచేశారు, అనంతరం జడ్పి హైస్కూల్ గా అప్ గ్రేడు అయిన పిదప అదే పాఠశాలలో కొద్ది కాలము బోధించి, గంగారం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసి విరమణ పొందిన ఘనత వారికే దక్కింది. మండలంలోని గంగారం గ్రామానికి చెందిన కాల్వ ప్రతాపరెడ్డి–లలితా దేవి దంపతులు ఏకకాలంలో కాల్వ శ్రీరాంపూర్ బాలిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి విద్యార్థుల మనసులో చెరుగని ముద్ర వేసుకున్నారు. ఎందరో విద్యార్థులను మేధావులుగా, రాజకీయ నాయకులుగా, అధికారులుగా తీర్చిదిద్దారు. వృద్ధాప్యంలో హైదరాబాదులో తమ కుమారుల వద్ద



నివాసముంటున్న లలిత దేవి రెడ్డి ఆదివారం కన్నుమూయగా సోమవారం ఆమె అంత్యక్రియలు హైదరాబాదులోని షేక్పేటలో వైకుంఠ మహాప్రస్థానంలో సోమవారం బంధుమిత్రుల, వారి శిష్యుల, అశ్రు నయనాలతో నిర్వహించారు. పలువురు రాజకీయ నాయకులు ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, గంగారం మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ కారోబార్ కాల్వ వేమారెడ్డి తో పాటు పలువురు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించే బాధ్యత బిజెపి నాయకులు తీసుకోవాలి

## - బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ పంతం రవి

**సూర్య రాజన్న సిరిసిల్ల**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన చట్టాన్ని కేంద్రం ఆమోదించేలా బిజెపి నాయకులు చొరవ తీసుకోవాలని బిసి హక్కుల సాధన సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ పంతం రవి డిమాండ్ చేశారు. సోమవారం సిరిసిల్ల పట్టణం లోని కార్మిక భవనంలో బీసీ హక్కుల సాధన సమితి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సోమవారం మృతి చెందిన రాష్ట్రీయ గీత రచయిత అందెశ్రీ కి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పంతం రవి మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపిన చొరవను స్వాగతిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతు పలికిన బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు



కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో దేశంలో జనగణనతో పాటు కుల గణన కూడా చేయాల ని, సకల రంగాలలో బీసీల వాటా బీసీలకు ఇవ్వడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసే విధంగా బీసీ హక్కుల సాధన సమితి ఉద్యమిస్తుందన్నారు. బీసీ బిల్లు సాధన కొరకు ముఖ్యమంత్రి  ప్రయత్నాన్ని స్వాగతిస్తు న్నామని, అదే క్రమంలో అన్ని రాజకీయ పార్టీలను, బీసీ సంఘాలను కలుపుకొని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇలా కాలయాపన చేస్తే ఒకరకంగా రాష్ట్ర బీసీలను మభ్యపెట్టడమే అవుతుందని విమర్శించారు. అసెంబ్లీలో చేసిన చట్టానికి కట్టుబడి బీసీ రిజర్వేషన్లు సాధించని యెడల బీసీల ఆగ్రహానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాల్సి వస్తుందని పంతం రవి హెచ్చరించారు. ఇప్పటికైనా రెండు పార్టీలు అవకాశవాద రాజకీయాలు కాకుండా,బిఆర్ఎస్ పార్టీలా శిఖండి పాత్ర పోషించకుండా, చిత్తశు ద్ధితో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించికునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమ నాగరాజు, ముదిరాజు,నేరెళ్ల రాజు గౌడ్, సదానందం మేర, ఉప్పునూటి రాజు, గాజుల లింగం,పులి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు  పరిష్కరించా లని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియ ంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్ (రెవెన్యూ), అశ్విని తానాజీ వాకడే(స్థానిక సంస్థలు), డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి  దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 339 దరఖా స్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్ర మంలో  వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్తు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలి..

## - డి ఈ టీ బాలయ్య

**సూర్య - పెద్దపల్లి రూరల్**




రైతులు  రబీ సీజన్ లో లో వోల్టేజి సమస్యను రైతులు అధిగమించుకునేం దుకు విద్యుత్తు మీటర్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని పెద్దపెల్లి డి ఈ టి బాలయ్య తెలిపారు.సోమవారం మండలంలోని మూలసాల గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన నియంత్రి కను ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు.  ఈ సందర్భంగా డి ఈ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో లో వోల్టేజ్ కారణంగా రైతుల విజ్ఞప్తి మేరకు నూతన నియంత్రికను ఏర్పాటు చేయడం జరిగిందని రైతులకు విద్యుత్తు సమస్యలు ఎదురైనా నేరుగా పనులు చేయరాదని దీని ద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉన్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు విద్యుత్ సమస్యలు ఎదురైతే 1912 కు సమాచారం అందించి పరిష్కార మార్గం పొందాలని తెలిపారు ఆయన వెంట డి ఈ దాసరి తిరుపతి ఏ ఏ ఈ కార్యక్రమంలో సంపత్ మాజీ సర్పంచ్ ఎలగందుల శంకరయ్య రైతులు సంపత్ రాజ్ కుమార్ రజనీకాంత్ సంపత్ మహేందర్ హెల్పర్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# కామర్స్ విద్యార్థులకు అకౌంటింగ్ రంగంలో అపార అవకాశాలు

## - సీఏ నదీమ్ హుస్సేన్

**సూర్య కొత్తపల్లి**



మంచి విషయ పరిజ్ఞానం కమ్యూనికేషన్స్ స్కిల్స్ కలిగిన కామర్స్ విద్యార్థులకు వివిధ సంస్థలలో అపారమైన అకౌంటెంట్ ఉద్యోగాలు లభిస్తున్నాయని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ నదీమ్ హుస్సేన్ పేర్కొన్నారు.  స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ అటనామస్ డిగ్రీ కళాశాలలోని కామర్స్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం వారు  నవంబర్ 10 అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సీఏ నదీమ్ హుస్సేన్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.  ఈ సందర్భంగా నదీమ్ హుస్సేన్ మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు డిగ్రీ అర్హతతో ఎలక్ట్రిసిటీ సంస్థలు, మున్సిపాలిటీలు, ఆర్టీసీ బీఎస్ఎన్ఎల్ వంటి సంస్థలలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మరియు సీనియర్ అకౌంటెంట్ ఉద్యోగ అవకాశాలు విరివిగా ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రొఫెషనల్ కోర్సులైన సీఏ, సీఎంఏ, సీఎస్ వంటి కోర్సులను చదివే అవకాశాలు ఉన్నాయని  తెలిపారు.  ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ వ్యాపార వాణిజ్య పారిశ్రామిక రంగాలలో వివిధ రకాల అకౌంటెంట్, టాక్స్ కన్సల్టెంట్, ఆడిటర్ ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని, విషయ పరిజ్ఞానాన్ని, కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకొని అత్యున్నత ఉద్యోగాలను సాధించాలని కోరారు. ఇన్చార్జి కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం మల్లారెడ్డి మాట్లాడుతూ అకౌంటింగ్ పితామహుడు లూకా పాసియోలి రచించిన గ్రంథం1494 నవంబర్ 10 న ముద్రించబడిన తేదీని అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం గా 1972 నుండి జరుపుకుంటు న్నట్లు తెలిపారు.  ఈ సందర్భంగా విద్యార్థులకు అకౌంటింగ్ యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ వివిధ సంస్థలలోని అకౌంటెంట్ ఉద్యోగాలు, వాటిని సాధించడానికి అవసరమైన పరిజ్ఞానం నైపుణ్యాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్  పి నితిన్ కామర్స్  ఇంచార్జ్ విభాగాధిపతి డాక్టర్ ఎం మల్లారెడ్డి అటనామస్ సమ న్వయకర్త మరియు స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ ఎం సత్య ప్రకాష్ ఐక్యూఏసీ సమన్వయకర్త డాక్టర్ హర్ జ్యోత్ కౌర్, అధ్యాపకులు  డాక్టర్ ఆర్ రామకృష్ణ డాక్టర్ బి నరేష్, డాక్టర్ అర్జున్, అరవింద్ నర్మద ఐలయ్య మల్లేశం పూర్ణచందర్  బి గౌతమి రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కంపెనీ మనుగడ కోసం పని సంస్కృతి మెరుగుపరచడంలో సహకరించండి

**-39వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ నూనావత్ బలరాం నాయక్ -సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం సంపూర్ణ సహకారం అందిస్తాం**

**-సింగరేణిని విశ్వవ్యాప్తం చేస్తున్న సీఎండీకి ప్రత్యేక ధన్యవాదాలు -గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**సూర్య, సెంటినరీకాలనీ**

రాష్ట్ర ప్రభుత్వ దిశానిర్దేశంలో అంతర్జాతీయ సంస్థగా ఎదుగుతున్న సింగరేణికి సుస్థిర భవిష్యత్ అందించడానికి ప్రతి ఉద్యోగి భాగస్వామి కావాలని, ముఖ్యంగా పని సంస్కృతిని మెరుగుపరుస్తూ ప్రతి ఒక్క ఉద్యోగి తనకు కేటాయించిన షిఫ్ట్ లో 8 గంటల పూర్తి సమయాన్ని కంపెనీ కోసం పనిచేసేందుకు యాజమాన్యం తీసుకుంటున్న చర్యలకు గుర్తింపు కార్మిక సంఘం సహకారం అందించాలని సింగరేణి సీఎండీ నూనావత్ బలరాం నాయక్ కోరారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 39వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు. బొగ్గు రంగంలో పోటీని తట్టుకునేందుకు బొగ్గు ధరలను తగ్గించామని, ఈ నేపథ్యంలో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం అనివార్యమని, అప్పుడే సంక్షేమ కార్యక్రమాలను కూడా కొనసాగించడానికి, ఉపాధి కల్పనకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు.

**- 300 కోట్ల వ్యయంతో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం:-**



సింగరేణి ఉద్యోగులకు దేశంలోనే ఏ కంపెనీలో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, వీటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సీఎండీ నూనావత్ బలరాం నాయక్ తెలిపారు. ఉద్యోగులకు విశాలమైన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం 300 కోట్లకు పైగా వెచ్చించి గోదావరిఖని, శ్రీరాంపూర్, మణుగూరు, కొత్తగూడెం, భూపాలపల్లి తదితర ప్రాంతాల్లో వెయ్యి క్వార్టర్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి గోదావరిఖనిలో వచ్చే రెండు నెలల్లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు కోసం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్(పర్సనల్) గౌతమ్ పోట్రు స్వాగత ఉపన్యాసం చేశారు. డైరెక్టర్లు ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు (పి అండ్ పి), మోకాళ్ళ తిరుమల రావు (ఈఅండ్ఎం) , జీఎం(కో-ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, ఇతర జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియాల నుంచి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మన్ నూనావత్ బలరాం నాయక్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ఛైర్మన్ గా కంటే ప్రజల మనిషిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.

## దుర్షేడ్ డివిజన్ ప్రజలకు అందుబాటులోకి కోరుకంటి దామోదర్ రావు ఫంక్షన్ హాల్

**సూర్య, కొత్తపల్లి**



దురషెడ్ డివిజన్లో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్ ను నేడు ప్రారంభించిన కోరుకంటి కుటుంబసభ్యులు కీర్తిశేషులు కోరుకంటి దామోదర్ రావు జ్ఞాపకార్థం వారి కుమారులైన కోరుకంటి సన్నత్ కుమార్, కోరుకంటి వెంకటేశ్వరరావు వారి తండ్రి పేరుమీద సుమారు 11 లక్షల రూపాయలు వెచ్చించి..మినీ హాల్ నిర్మించారు. నిరుపేద కుటుంబాలు ఫంక్షన్ హాల్లో చేసుకోవాలంటే చాలా ఇబ్బంది అవుతుందనీ వారి అవసరాలను దృష్టి లో ఉంచుకొని మా తండ్రిగారి పేరు మీద సొంత ఖర్చుతో నిర్మాణం చేయడం జరిగిందనీ వారు తెలివారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కోరు కంటి వెంకటేశ్వరరావు, నందాల తిరుపతి సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి మాజీ ఉపసర్పంచ్ సుకిశాల సంపత్ రావు. సింగిల్ విండో డైరెక్టర్ గాజుల అంజయ్య, జోగినిపల్లి రఘునందన్ రావు, కోరుకంటి వేణుమాధవరావు, జువాడి రాజేశ్వరరావు. ఆత్మ చరణ్ రావు, ప్రతాప్ రావు, మరియు కోరుకంటి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేణికుంట లో బీజేపీ ఆధ్వర్యంలో సైకిల్ ల పంపిణి

**సూర్య, తిమ్మాపూర్**




మోదీ గిఫ్ట్ పేరిట జాతీయ బీజేపీ నాయకులు,కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులు,విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువ ంటి సైకిల్ లను సోమవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది పంపిణి చేసారు.రవాణా సౌకర్యాలు లేక పాఠశాలకు రానటువంటి విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశ్యం లో భాగంగా బండి సంజయ్ సైకిల్ లను ఉచితంగా ఇస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు.సైకిల్ లే కాకుండా పరీక్ష రుసుం కూడా కేంద్ర మంత్రే చెల్లిస్తున్నాడని తెలిపారు. 10 వ తరగతి లో అత్యధిక మార్కులు సంపాదిం చి కేంద్ర మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు.ఉచితంగా సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు యాదవ్, జిల్లా ఓబీసీ ఈసి సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,మండల నాయకులు జంగ సునీల్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్, తమ్మనివేణి మహేష్,వర్ణ దేవేందర్ రెడ్డి,మారం శివ, రేగూరి సుగుణాకర్,పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ చైర్మన్ గోనెల కవిత, పాఠశాల సిబ్బంది, విధార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీ సాంబశివ ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య - సుల్తానాబాద్**



కార్తీక మాసం పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఆవరణలో గల శ్రీ సాంబశివ దేవాలయంలో పూజారి పారువెల్ల రమేష్ శర్మ ఆధ్వర్యంలో శివుడికి అన్నపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ పల్లా మురళీధర్ సదాలక్ష్మీ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజారి పారువెల్ల రమేష్ శర్మ, సాయి ప్రణవ్ శర్మలు మాట్లాడుతూ కార్తీక మాసంలో నెలరోజుల పాటు నగర సంకీర్తన పూర్తి చేసుకున్న సందర్భంగా భక్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, భక్త బృందానికి ఆ పరమ శివుడి ఆశీస్సులు ఉంటాయని పూజారి పారువెల్ల రమేష్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి వల్ల కొండా మఠం రమేష్, పూజారి పారువెల్ల రమేష్ శర్మ, రామ్మోహన్, డాక్టర్ పురం విజయకుమార్, రామిడి హాసిని మునిందర్, పురం కవిత, గుణలత, తాటిపల్లి శోభారాణి భూపతి, బొమ్మల శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్, కామనీ శంకరయ్య, సామాజిక సేవకుడు పల్లా కిషన్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ కొమురవెల్లి భాస్కర్, ఓదెల దేవస్థానం డైరెక్టర్ సామల యమునా హరికృష్ణ దంపతులు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పల్లా వాసు, కొమురవెల్లి శ్రీనివాస్, కొమురవెల్లి కాశీపతి, కొమురవెల్లి) శ్రీనివాస్, తొడుపునూరి రాజేంద్రప్రసాద్, కొమురవెల్లి అంజయ్య, కొమురవెల్లి సత్యం, భగవాన్, పెద్ద ఎత్తున భక్త బృందం పాల్గొన్నారు.

## అందెశ్రీ మృతి పట్ల సంతాపం

**సూర్య, హుజురాబాద్**

కవి, రచయిత, గాయకుడు, నంది అవార్డు గ్రహీత అందెశ్రీ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సోమవారం హుజురాబాద్ పట్టణంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల మౌనం పాటించారు. తన పాటల ద్వారా అందె శ్రీ తెలంగాణ ఉద్యమానికి, సమాజానికి చేసిన సేవలను, ప్రజల్లో ఆయన నెలకొల్పిన చైతన్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం సాహితీ లోకానికి లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, ఎడ్ల విజయ్ కుమార్, సాదుల రవీందర్, బండ కిషన్, వేల్పుల ప్రభాకర్, సదానందం, భాస్కర్, సారయ్య, లింగయ్య, రవి, దశరథం తదితరులు పాల్గొన్నారు.




## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**- సిఐ పులి వెంకట్**

**సూర్య, శంకరపట్నం**



రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సిఐ పులి వెంకట్ సూచించారు. హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్ ఆధ్వర్యంలో సోమవారం కేశవపట్నం పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నేరప్రవృత్తికి పాల్పడిన వారు ఇప్పుడు సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే, ప్రజల హక్కులను ఉల్లంఘించే చర్యలను ఏవి సహించబోమని హెచ్చరించారు. చెడు ప్రవర్తన కొనసాగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పిడి యాక్ట్ కూడా విధిస్తామని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు బైండోవర్ చర్యల ద్వారా వారి కదలికలను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. బైండోవర్ కాలంలో మళ్లీ నేరానికి పాల్పడితే జరిమానా, జైలు శిక్ష తప్పదని సిఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శేఖర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని మున్సిపల్ పార్కు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం మున్సిపల్ పార్కు వద్ద తన వాహనం వద్ద నిలుచొని స్నేహితునితో మాట్లాడుతున్న పాత్రికేయుడు హర్షవర్ధన్ ను ఎదురుగా అతివేకంగా వస్తున్న యువకుడు తన వాహనంతో ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో వాహనంతో సహా తాను కింద పడగా అతని రెండు సెల్ ఫోన్లు పాక్షికంగా ధ్వంసం కాగా అతనికి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న బ్లూ కోట్ పోలీసులు యువకుడిని, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అతడికి ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. అతి వేగంగా పట్టణంలో తిరిగే యువకుల చర్యలను అరికట్టాలని, లేనిపక్షంలో మరిన్ని ప్రమాదాలు జరుగుతాయని ప్రజలు కోరుతున్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- ఎస్ఐ శేఖర్ రెడ్డి**

**సూర్య, శంకరపట్నం**



చిన్నచిన్న వివాదాల వల్ల జీవితాలు నాశనం చేసుకోకుండా, పరస్పర అంగీకారంతో రాజీ చేసుకోవడం ఉత్తమ మార్గమని, కావున లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ శేఖర్ రెడ్డి సూచించారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఎస్ఐ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ చట్టసమ్మతమైన రీతిలో వివాదాలను పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. నవంబర్ 15న జరగనున్న లోక్ అదాలత్‌లో రాజీపడదగిన కేసులను పరిష్కరించుకునేందుకు ఇరువర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఒకే గ్రామం, కుటుంబం, సమాజంలో కలసిమెలసి జీవించే వారిలో శాంతి, సౌహార్ధం నెలకొనేలా రాజీ మార్గమే రాజమార్గమని ఎస్ఐ పిలుపునిచ్చారు.

## బస్సు సర్వీసు పునరుద్ధరించాలి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని బొంతుపల్లి, గద్దపాక గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బొంతుపల్లి మాజీ ఉప సర్పంచులు బావు సంపత్, చదువు జితేందర్ రెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం బొంతుపల్లిలో మాట్లాడుతూ హుజురాబాద్ డిపో బస్సు జమ్మికుంట మీదుగా వీణవంక, రెడ్డిపల్లి, ఘన్ముకుల, బొంతుపల్లి, శంకరపట్నం మండలం గద్దపాక వరకు నడిచేదని, కరోనా సమయంలో నిలిపివేశారని పేర్కొన్నారు. బస్సు సర్వీసు పునరుద్ధరించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. అదే విధంగా హుజురాబాద్ నుంచి సిర్సపల్లి, పోతిరెడ్డిపేట, మెట్ పల్లి, ఆముదాలపల్లి, గద్దపాక, బొంతుపల్లి మీదుగా చల్లూరు వరకు మరో బస్సు సర్వీసు నడిపించాలని కోరారు. గతంలో ఈ రూట్ లోనే ఆర్టీసీకి ఎక్కువ ఆదాయం వచ్చేదని, దీనిపై అధికారులు పునరాలోచించాలన్నారు.

## అందెశ్రీకి ఘన నివాళి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీకి ఘన నివాళులు అర్పించారు. అంత్య వేదిక ఆధ్వర్యంలో అందెశ్రీకి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో అత్యవేదిక కన్వీనర్ మోతిలాల్,మార్వాడి గంగరాజు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్,నారాయణ, దొంతుల శ్రీహరి,రాచర్ల వెంకన్న,శ్రీనివాసరావు నాయక్,సుధాకర్,కనుకుంట్ల మధు,గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధి జీర్ణించుకోలేకే ప్రతిపక్షాల విమర్శలు

### - ఇరికి మహేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు

**సూర్య యైటింక్లయిన్ కాలనీ.**
రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే, అభివృద్ధి ప్రదాత రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి వేగంగా కొనసాగుతున్న దని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్ తెలిపారు.మున్సిపల్ శాఖ అధికారులు సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం రోడ్డు వైడెనింగ్ లో భాగంగా అపవిత్రత కలిగించిన మైసమ్మలను తొలగించిన విషయాన్ని కొందరు ప్రతిపక్ష నాయకులు తప్పుడు రీతిలో ప్రచారం చేయడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నెపం వేయడం వారి అవివేకానికి నిదర్శనమని



అన్నారు.మ్మెల్యే నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఇప్పటివరకు 50 కోట్ల రూపాయలకు పైగా నిధులు దేవాలయాల అభివృద్ధికి సమకూర్చారని ఆయన తెలిపారు. గోదావరిఖని చౌరస్తాలో పోచమ్మ దేవాలయానికి ?40 లక్షలు, కోదండరామాలయం గాలిగోపురానికి ?50 లక్షలు, జనగామ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ?3 కోట్లు, రామునిగుట్టపై 200 అడుగుల హనుమాన్ విగ్రహానికి ?6 కోట్లు, కాశీ విశ్వనాథ ఆలయానికి ?10 లక్షలు, సమ్మక్క సారలమ్మ గోదావరి ఒడ్డున పునర్నిర్మాణానికి ?6 కోట్లు, బుగ్గ రామలింగేశ్వర స్వామికి ?2 కోట్లు కేటాయించారని వివరిం చారు.గత 22 నెలల్లో నియోజకవర్గంలో ?800 కోట్లతో విద్య, వైద్యం, ఉపాధి మౌలిక వసతుల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి ప్రతిపక్షాలకు జీర్ణించు కోలేకపోవడం వల్లే వారు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మహేష్ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ చాట్ల సదానందం, రేషవేని కేశవులు, మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, అనుము రాములు, మెరుగు రాజేశం, మోతుకు అవినాష్, సారయ్య నాయక్, పరకాల ప్రశాంత్, బాధ ధోని, కర్రీ నవీన్ కుమార్, బాధ తేజ్, కొదురు పాక నిఖిల్, ఈశ్వర్ నాయక్, ఓంకార్ పాల్గొన్నారు.

## స్వర్గీయ అతికం రాములు ద్వాదశ దినకర్మలో పాల్గొన్న పలువురు ప్రముఖులు - నివాళులు

**సూర్య కొత్తపల్లి**



జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ తండ్రి,దివంగత అతికం రాములు ద్వాదశ దినకర్మ కార్యక్రమం ఆదివారం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా భాజపా సీనియర్ జిల్లా నాయకులు అనుమల్ల చంద్రమౌళి, శ్రీ ఆంజనేయ కలర్ గ్రానైట్ అధినేత, విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారగోని పురుషోత్తం గౌడ్ తోకల అనిల్ తో పాటు పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కీ.శే.అతికం రాములు సరళత, సేవాభావం కలిగిన వ్యక్తి, ఎప్పుడూ ఇతరుల పట్ల సానుభూతితో మెలిగేవారని, ఆయన మరణం పెద్ద లోటు అని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టు రాజశేఖర్ గౌడ్ తన తండ్రి చూపిన విలువలను కొనసాగిస్తూ జర్నలిజం ద్వారా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉన్నారని ప్రశంసించారు.అనంతరం దివంగత రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

## మన ఊరు-మన బాధ్యత.గోడపత్రికల ఆవిష్కరణ.

### - ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన,ఆడించిన చట్టరీత్య నేరం.

### - తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ల్లో తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్,ఎస్సై రేణికుంట సాయికృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితోపాటు ప్రజలతో కలిసి గంజాయి,మత్తు పదార్థాలు నిర్మూలించడంలో మన ఊరు మన బాధ్యత అనే గోడపత్రికలను ఆవిష్కరించారు. మత్తు పదార్థాలు ఆన్లైన్ బెట్టింగుల నిర్మూలన ప్రజలందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని. అనంతరం సీఐ సదన్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ను నిర్ణయించే యువత మత్తు పదార్థాల బారినపడకుండా ఉండేందుకు సరఫరాదారులు, ఉత్పత్తిదారులపై ఉక్కుపాదం మోపే దిశగా ముందుకు వెళ్తున్నమన్నారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించిన అమ్మిన,రవాణా చేసిన,సాగుచేసిన,ఆన్లైన్ బెట్టింగ్ ఆడిన, ఇతరులతో ఆడించిన తమ దృష్టికి తీసుకురావాలని,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండ లంలోని ఆయా గ్రామాలకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ లను కేటాయించామని గ్రామంలో జరిగే కదలికలపై వారికి తగు సమాచారం అందిస్తూ సామాజిక బాధ్యతను నెరవేర్చాలన్నారు.మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతను సీఐ కోరారు.యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలంద రిపై ఉందని,మత్తు పదార్థాలు,ఆన్లైన్ బెట్టింగ్ తో కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని పోలీస్ సిబ్బందికి సీఐ సూచించారు. మత్తు పదార్థాలకు లోన్ కాకుండా ఎప్పటికప్పుడు పాఠశాల విద్యార్థులకు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. మత్తు పదార్థాలు సేవించిన వారిని వారి యూరిన్ ను టెస్ట్ చేసి నిమిషాల్లో పట్టుకుంటామని, ఎవరు తప్పించుకోలేరని సిఐ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతి,పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ కి నివాళులు అర్పించిన గుండేటి ఐలయ్య.

**సూర్య ఓదెల**



కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో అందెశ్రీకి నివాళులు అర్పించారు. ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న సందర్భంలో జయ జయహే తెలంగాణ గీతం రచించి, తెలంగాణ ప్రజల అభినందనలు పొందిన గొప్ప వ్యక్తి ఈరోజు అకాల మరణం చెందడం తెలంగాణ ప్రజానీకానికి చీకటి రోజు అని ఆయన అన్నారు. కవి అందెశ్రీని గత ప్రభుత్వం ఆయనను గుర్తించలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీతాన్ని రాష్ట్రీయ గీతంగా ప్రకటించి ఆయనకు ప్రత్యేక గుర్తింపుని ఇచ్చారని ఆయన అన్నారు. కవి అందె శ్రీ ఆత్మకు శాంతి కలగాలని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం లో కందుల అశోక్ పటేల్, గాజుల శివశంకర్, సాతురి రాజేశం, కర్రే లక్ష్మారెడ్డి, కర్కా మోహన్ రెడ్డి, మేరె శంకరయ్య, శీలం మల్లారెడ్డి, కొంగరి శంకరయ్య, కర్రే ప్రభాకర్ రెడ్డి, సాధాకర్ రెడ్డి, గుండేటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి

### - జి.ఎం నరేంద్ర సుధాకరరావు, కమిషనర్ హరిపచౌరి

**సూర్య, సెంటినరీకాలనీ**



ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు ఏర్పాటు చేసిన క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, సీఎంపిఎఫ్ కమిషనర్ హరిపచౌరి లు అన్నారు. సోమవారం సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించుట కొరకు, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, గోదావరిఖని శాఖ, సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహిం చనున్న శిబిరాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, సీఎంపిఎఫ్ కమిషనర్లు హరిపచౌరి, డాక్టర్ కె.గోవర్ధన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో లైవ్ సర్టిఫికెట్ ను సమర్పించాలని, దానిని మరింత సులభతరం చేయాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, సింగరేణి సంస్థ వారు సంయుక్తంగా కలిసి పెన్షనర్స్ లైవ్ సర్టిఫికెట్ సమర్పించడానికి రెండు రోజుల పాటు ఈ క్యాంపును పెట్టడం జరిగిందని, లైవ్ సర్టిఫికెట్ ను మొబైల్ ఉమంగ్ (ఉమంగ్) అనే యాప్ ద్వారా చేసుకొనుటకు అవకాశం కలదని, ఉద్యోగ విరమణ పొంది పరిసర ప్రాంతాల్లో ఉన్న ఉద్యోగులు ఎవరైనా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్యాంపు మంగళవారం కూడా ఇక్కడ కొనసాగించడం జరుగుతుందని ఇట్టి సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాతినిధ్య సంఘం అధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తో పాటు ఇతర అధికారులు, సీఎంపిఎఫ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అందెశ్రీ మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన ప్రజాగాయకుడు, రచయిత, వాగ్గేయకారుడు అందెశ్రీ మృతి పట్ల సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.అత్యంత పేదరికం నుండి ఎదిగి, సమాజం, ప్రకృతి, గ్రామీణ జీవన యథార్థాలను పద్యాలు%-%పాటల రూపంలో ప్రజలకు దగ్గర చేసిన గొప్ప కళాకారుడు అందెశ్రీ అని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో వందలాది ఉద్యమగీతాలతో లక్షలాదిమందిని ఉత్తేజపరిచిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ రాష్ట్ర గీత రచయితగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. సినిమా, జానపదం, ప్రజా కళారూపాల్లో తన సృజనతో అపార ప్రభావం చూపిన అందెశ్రీ మరణం మానవ సమాజానికే తీరని లోటు అని, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## క్రైమ్ కార్యాకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### - రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కు కౌన్సిలింగ్

**సూర్య గంగాధర**



చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. ప్రదీప్ కుమార్ క్రైమ్ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయాని చొప్పదండి సి ఐ ప్రదీప్ కుమార్ అన్నారు. గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీటర్లు కు గంగాధర ఎస్సై వంశీ కృష్ణ ఆధ్వర్యంలో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. ప్రదీప్ కుమార్ సోమవారం కౌన్సిలింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రౌడీ షీటర్లు, సస్పెక్టుల ఇటీవలికాల కార్యకలాపాలను సమీక్షించి, భవిష్యత్తులో ఎటువంటి నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొనరాదని కఠినంగా హెచ్చరించారు. చట్టపరమైన మార్గంలో జీవించి, సమాజంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని సూచించారు. పోలీస్ శాఖ పర్యవేక్షణలో ఉన్నారన్నారు. తిరిగి క్రైమ్ కార్యకలాపాలలో పాల్గొంటే, కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయాన్నారు. సమాజంలో మంచి పౌరులుగా మారి, కుటుంబ సభ్యులకు గ్రామ అభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు డ్రగ్స్, గంజాయి ల కు బానిసలు కావద్దు

### - ఎస్ ఐ నరేష్ రెడ్డి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రుక్మాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కాన్సియస్నెస్ క్లబ్ అవగాహన కార్యక్రమం క్లబ్ ఇంచార్జి సముద్రాల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. చొప్పదండి ఎస్ ఐ ఎన్. నరేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం పై వివరిస్తూ గంజాయి మత్తుపదార్థాల వినియోగంపై వాటి వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ నేరాలు,బాల్య వివాహాలు,పోక్సో చట్టం తదితర అంశంలపై అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న నేరాలపై వివరిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని చెడు అలవాట్లకు లోన్ కావద్దని సూచించారు. మంచి విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను అన్నారు. బట్టి చదువులు కాకుండా అవగాహనతో కూడిన విద్యను అభ్యసించాలని విద్యార్థులు కోరారు.అవకాశం ఉంటే పోలీస్ స్టేషన్ మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయం సందర్శించడానికి అవకాశం కల్పిస్తామని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు,ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య, గట్టు శ్రీవాణి,సంగనభట్ల సురేందర్, మాధవరపు శారద,బండపల్లి మల్లికార్జున్, సుంకే ఉమాదేవి, సిఆర్పి సురేందర్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గం

## - గుడి నిర్మాణమే ఏకైక లక్ష్యం.. అధ్యక్షులు దూడం శంకర్

**సూర్య, సిరిసిల్ల టౌన్**

పద్మశాలి సంఘం ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఎన్నికల అధికారి మామిండ్ల భూపతి బాధ్యతలను కొత్త అధ్యక్షునికి అప్పగించారు.సోమవారం రోజున సిరిసిల్ల పద్మశాలి కళ్యాణ భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పట్టణ పద్మశాలి ఎన్నికల్లో గెలుపొందిన పాలకవర్గముకు బాధ్యతలను అప్పగించారు.ఎన్నికల అధికారి మామిండ్ల భూపతి ఎన్నికలు ముగిసినట్లు ప్రకటిస్తూ బాధ్యతలను అప్పగించారు.నేటి నుండి సంఘ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గాన్ని



పలువురు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మార్కండేయ దేవాలయానికి చేరుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం పద్మశాలి సంఘంలో పాలకవర్గ మొదటి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గుడి నిర్మాణ స్థపతిని పిలిపించి వారితో మాట్లాడారు. సిరిసిల్ల పట్టణ ప్రజల సహకారంతో గుడి నిర్మాణమే ఏకైక లక్ష్యంగా ముందుకు వెళ్తామని రెండు సంవత్సరాల లో గుడిని పట్టణ ప్రజలకు అందిస్తామని నూతన అధ్యక్షుడు దూడం శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మండల సత్యం,ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య,మోర రవి, కోశాధికారి యెల్లే శ్రీనివాస్,సహాయ కార్యదర్శి కోడం శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, పట్టణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు గోలి వెంకటరమణ,మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,యువజన సంఘం అధ్యక్షుడు గుండ్లపల్లి పూర్ణచందర్,సీసీ కార్యవర్గ సభ్యులు సంగీతం శ్రీనివాస్,యెల్లె లక్ష్మీనారాయణ,బొల్లి రామ్మోహన్, గుజ్జె తార తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అస్వస్థత పై ఈటెల ఆవేదన

## - పునావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి డిమాండ్

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట ప్రభుత్వ బాలికల పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనం వికటించిన ఘటన పట్ల మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ హాస్టళ్లు,పాఠశాలల్లో భోజన నిర్వహణ ను ప్రభుత్వం గాలికొదిలేసినట్టు ఇటీవల జరిగిన ఘటనలు రుజువు చేస్తున్నాయని అన్నారు. ఇలాంటి సంఘటనలు జరిగిన సంద ర్భంలోనే ప్రభుత్వం , అధికార యంత్రాంగం హడావిడి చేయడం ఆ తర్వాత మర్చిపోవడమే ఇందుకు కారణమన్నారు. తరచూ ఎక్కడో ఒకచోట ఇలాంటి ఘటనలు తలెత్తుతున్నప్పటికీ నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఆస్పత్రిలో చేరిన 17 మంది విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ హాస్టలు ,పాఠశాలలను ప్రక్షాళన చేయాలని, నిరంతర బాధ్యతాయుత పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, మళ్లీ ఇలాంటి సంఘటనలు జరగకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

# భోగ సతీష్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

## - ఇదే పనితీరుతో రాష్ట్ర దేశ పురోభివృద్ధికి పాటుపడాలి

## - ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్

**సూర్య, సెంటినరీకాలనీ**



గ్రూప్-2 ఫలితాలలో పదవి సాధించిన భోగ సతీష్ ను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్టు కార్యాలయ సీనియర్ సహాయకులు భోగ సతీష్ ఇటీవల ప్రకటించిన గ్రూప్-2 ఫలితాలలో కరీంనగర్ లోని చేనేత, జౌళి శాఖలో సహాయ అభివృద్ధి అధికారిగా నియామకమై సింగరేణి ఉద్యోగాన్ని వదిలి వెళ్తున్నందున సందర్భంగా తోటి క్లరికల్ సిబ్బంది ఘనంగా సన్మానించి ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఓసీపీ-1 ప్రాజెక్టు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పూలమాల, టవల్, చేనేత కండువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు, జ్ఞాపికలు, స్వీట్లు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, ప్రాజెక్టు అధికారులు జంగేటి రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, కాలరీ మేనేజర్ రావుల పాపయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్ అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యాలయం లో భోగ సతీష్ నిగర్వి గా, కష్టపడి పనిచేసే మనస్తత్వాన్ని, సిన్సియారిటీని కొనియాడుతూ సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి న్యాయం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగానికి పట్టుదలతో ప్రయత్నించి గ్రూప్-2 అధి కారిగా ఎన్నికైన తీరును అందరు స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. వారింకా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్ర దేశ పురోభివృద్ధికి పాటుపడాలని అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భోగ సతీష్ మాట్లాడుతూ తాను సింగరేణికి వచ్చేటప్పటికి ఇక్కడి వాతావరణాన్ని ఊహించలేదని, ఆత్మీయంగా ఆహ్వానించి తనకు సహకరించిన సింగరేణి సంస్థ, అధికారులు, తోటి ఉద్యోగులను ఎప్పటికీ మరువనని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికిషన్ రావు, మూర్తి, అఖిల్ అలీ, ప్రశాంత్, రామకృష్ణ, రాజు, పోతరాజు రవి, ఫణీంద్ర, నబి, కిరణ్, శంకర్, సమత, దామోదర్ రావు, కొలిపాక సారయ్య, నవ్య, రణధీర్ రెడ్డి, రాజశేఖర్, రోహిణి లతో పాటు క్లరికల్ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**సూర్య - మానకొండూర్ :**



హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మానకొండూర్ మండలం పోచంపల్లి మోడల్ స్కూల్లో సోమవారం 10 తరగతి చదువుతున్న 86 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ యు. పద్మశ్రీ మాట్లాడుతూ తల్లి పేరు నా ట్రస్ట్ ఏర్పాటు చేసి సొంత డబ్బులతో ప్రభుత్వ సెక్టార్లలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం అభినందనీయమని, విద్యార్థులు కూడా బాగా చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు.మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు ప్రతి సంవత్స రము ప్రభుత్వ సెక్టార్లో చదివే విద్యార్థులకు చేస్తున్నటువంటి సేవలు అమూల్యమైనవని తెలిపారు. ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మాట్లాడుతూ 2011 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్లు అందిస్తున్నారని, ప్రభుత్వ సెక్టార్ లో చదివే పదవ తరగతి విద్యార్థులకు గణితము,సైన్స్ లలో టాలెంట్ టెస్ట్ లు నిర్వహించి బహుమతులు ఇస్తున్నారని చెప్పారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ఇస్తున్నారని, ఈ సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలో చదివే పదవ తరగతి విద్యార్థులకు పదివేల పరీక్ష ప్యాడులను ఇస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందము, పి దామోదర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయి జీనియస్ హైస్కూల్ లో సైన్స్ ఫెయిర్

## - పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్

**సూర్య, కోరుట్ల టౌన్**



విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్ దోహదపడ తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.కోరుట్ల పట్టణ సాయి జీనియస్ హై స్కూల్ లో సోమవారం ఘనంగా సైన్స్ ఫెయిర్ (లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్-2025) నిర్వహించారు.విద్యార్థులు సైన్స్,సోషల్,లాంగ్వేజ్ విభాగాల్లో సృజనాత్మక మోడళ్లను, ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ,ఆవిష్కరణ తపన, ఆలోచనా శక్తి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్, సోషల్ పట్ల ఆసక్తి పెంపొందించే దుకు సృజనాత్మకతను వెలికి తీయడానికి ఎంతో దోహదపడ తాయన్నారు.ఈ ఫెయిర్ ద్వారా పిల్లలు ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే అవకాశాన్ని పొందారని చౌకి రమేష్ తెలిపారు.పిల్లలు రూపొందించిన ప్రయోగాలు సందర్శకుల ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రాజెక్టులు ప్రదర్శనల కు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# సెర్ప్ ఆధ్వర్యంలో...వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..!

**సూర్య, సెంటినరీకాలనీ**



కమాన్పూర్ మండలంలోని ముల్కలపల్లి, కమాన్ పూర్, రాజాపూర్, గుండారం, పేరపల్లి, నాగారం, సిద్ధిపల్లె గ్రామాల్లో సోమవారం సెర్ప్ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏ. ఎం. సి చైర్మన్ వైనాల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్ద న్నారు. ప్రభుత్వం మద్దతు ధరతో రైతులకు మేలు చేసే విధంగా గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు మల్యాల రాంచంద్రం గౌడ్, కోలేటి మారుతి, ఎస్ఐ కొట్టె ప్రసాద్ లతో పాటు సెర్ప్ ఉద్యోగులు, మహిళలు, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

# కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో నూతన ఎంపీఓ కు సన్మానం

**సూర్య, సెంటినరీకాలనీ**



పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీఓ సౌమ్య ను మండల కారోబార్ల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల అధ్యక్షుడు బర్ల భూమయ్య, రాచకొండ భీమరాజు, దుర్గం రాజు, మంగ సంతోష్, బూస సాకేత్ , సొగర నరేష్, మరల రమేష్, అగ్గి మల్ల సతీష్ ,మండల విజేందర్ రెడ్డి, ఇరుగురాల శంకరయ్య, మండల, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రచయిత నూనె రాజేశంకు పురస్కారం అందజేత

**సూర్య, సెంటినరీకాలనీ**



కరీంనగర్ ఫిలిం భవన్ లో గౌతమేశ్వర సాహితీ సేవా సంస్థ ఆధ్వర్యంలో దూడపాక శ్రీధర్ అధ్యక్షతన కవి నూనె రాజేశం కు ఘన సన్మాన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కవులు, రచయితలు పాల్గొని దూడపాక శ్రీధర్ వాళ్ళ తల్లి స్మారకార్థం రాసిన కవిత గీతాలు పద్యాలను కవులు రచయితలు రాసి ఆలపించారు. అందులో భాగంగా కవి రచయిత నూనె రాజేశం ముదిరాజ్ పాల్గొని కవిత రాసి కవిత గానం చేశారు. అనంతరం కవులతో పాటుగా రచయితలు, నిర్వాహకులు దూడపాక శ్రీధర్ అధ్యక్షతన ముఖ్య అతిథి కవి, శత గ్రంథకర్త వైరాగ్యం ప్రభాకర్, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, జిల్లా వ్యాఖ్యాత, అదనపు కలెక్టర్ సిసి తుమ్ నర్సయ్య చేతుల మీదుగా నూనె రాజేశం ను శాలువాతో సన్మానించి ప్రశంస పత్రం అందవేసి కీర్తి కిరీటం తో సన్మానించారు. అనంతరం కవులు రాసిన కవితలను ముద్రించిన పుస్తకాలు ప్రతి కవికి రెండు పుస్తకాలు, ప్రశంసా పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# అందెశ్రీకి కొవ్వొత్తులతో కళాకారుల నివాళి

**సూర్య, హుజురాబాద్**




కవి ,రచయిత, గాయకుడు అందె శ్రీ అనారోగ్యంతో మృతి చెందడం పట్ల సోమవారం రాత్రి హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కళాకారులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ... అందెశ్రీ మరణం కళా రంగానికి, సాహితీ రంగానికి తీరని లోటు అని అన్నారు. ఆయన తన పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్యవంతులు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాకళాకారులు శనిగరం బాబ్జి, వడ్లకొండ అనిల్,చొల్లేటి రాజన్న, ఆవునూరి సుధాకర్,పోడిశె ట్టి వెంకట్రాజం, మంచికట్ల రమేష్, షౌకత్ అలీ, రావుల తిరుపతి, రాము సాయి,మట్టెడ ప్రకాశ్, విష్ణుదాస్ గోపాలరావు, దాసరపు కుమార్, సాయికుమార్, రాజకుమార్, సందేల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా కలర్స్ డే వేడుకలు

## - ముందస్తుగా బాలల దినోత్సవం..

## - ప్రారంభించిన అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి.

**సూర్య, రామడుగు**



14 నవంబర్ బాలల దినోత్సవం పురస్కరించుకొని రామడుగు మండలంగోపాలరావు పేట అల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా కలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు వివిధ రకాల రంగులపట్ల అవగాహన కల్పించారు. గ్రీన్ రెడ్ ఆరెంజ్ పింక్ ఎల్లో బ్లూ కలర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి పిల్లలకు వివిధ రంగుల గురించి ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదాం

## - టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణ చారి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జర్నలిస్టుల హక్కుల సాధనకు సమిష్టిగా పోరాడుదామని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జెంకి సంపూర్ణ చారి పిలుపునిచ్చారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొని జిల్లాలో జర్నలిస్టుల సమస్యలు ప్రస్తావించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. ప్రెస్ అకాడమి ఛైర్మెన్ నూతన అక్రిడేషన్ కార్డుల విధివిధానాలు రూపొందించి ఫైల్ మంత్రి వద్ద పెండింగ్ లో ఉందన్నారు. ఈ నెలాఖరులోగా అక్రిడేషన్ కార్డులను ఇవ్వకపోతే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు జిల్లాలో ఉద్యమాలు చెపడదామని, ఇందుకు గాను కార్యవర్గ సభ్యులు భారీ సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలన్నారు. అలాగే నూతన సభ్యత్వాలపై దృష్టి సారించాలని సూచించారు. కమిటీ ఆమోదం మేరకు వచ్చే నెలలో జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని వివరించారు. అనంతరం ఇటీవల నూతనంగా ఎన్నికైన జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగారావు, జిల్లా ఉపాధ్యక్షుడు లోక రమణా రెడ్డిలకు పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, అల్లే రాము, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్, మనోజ్, లక్ష్మణ్, లక్ష్మీ నరసయ్య, శ్రీకాంత్, జమీర్ అలీ, శమ్ము తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్ పరీక్షలు

**సూర్య, సెంటినరీకాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామ పరిధిలోని కురుమపల్లెలో లయన్ క్లబ్ ఆఫ్-సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో డాక్టర్ శరణ్య యాదవ్ సహకారంతో ఉచిత డయాబెటిక్ (షుగర్) పరీక్ష శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 90 మంది ప్రజలు పాల్గొని ఉచిత పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల్లో షుగర్ ఉన్నవారికి డాక్టర్ శరణ్య యాదవ్ గారు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, ఆహారపు అలవాట్లు, వ్యాయామం మరియు జీవనశైలి మార్పుల ద్వారా షుగర్ నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం లయన్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచడం మా ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అలాగే డాక్టర్ శరణ్య యాదవ్ కు, ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో సహకరించిన లయన్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు క్లబ్ కట్టుబడి ఉంది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ అనుబంధ జాతీయ కౌన్సిల్ సమావేశ కరపత్రవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఆల్ ఇండియా బీడీ, సిగార్,టో బాకో,వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 29,30 తేదీన వేములవాడలో నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు,సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్మిక భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏఐటీయూసీ అనుబంధం జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఈనెల 29,30న నిర్వహించే కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ కౌన్సిల్ జాతీయ సమావేశాల సందర్భంగా నవంబర్ 29న తిప్పాపురం బస్టాండ్ నుండి బింగి మహేష్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహిస్తామని,30వ తేదీన 14 రాష్ట్రాల కౌన్సిల్ సభ్యుల సమావేశంలో బీడీ కార్మిక సమస్యలు, భవిష్యత్తు పోరాటాలపై సమావేశం ఉంటుందని, డిసెంబర్ 2వ వారంలో సేవ్ ఇండియా -సేవ్ బీడీ వర్కర్స్ నినాదంతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. వేములవాడలో నిర్వహించే జాతీయ కౌన్సిల్ సమావేశానికి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నం రాధ, అధ్యక్షులు కేవి అనసూర్య,కార్యదర్శి అజ్జ వేణు,రాష్ట్ర ఉపాధ్యక్షులు కొక్కుల శాంతా,నాయకులు సుంకనపెల్లి శాంత,గాజుల లింగం,కొండ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో ఎంపీడీవో చౌదరపు గంగాధర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచే విధంగా కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.అలాగే ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రేచపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఎంపీవో సలీం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సలీం,హౌసింగ్ ఏఈ వాసవి,ఏపీవో శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జిఎం ఆఫీస్ బాయ్స్ టెండర్ త్వరితగతిన పిలవాలి

**సూర్య, సెంటినరీకాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 జిఎం ఆఫీస్ బాయ్స్ టెండర్ కాలపరిమితి ఈ నెలతో ముగుస్తున్న సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని తిరిగి టెండర్ పిలవాలని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు కి సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. ఈ టెండర్ కొత్తగా ఒక సంవత్సరానికి పిలిచిన దానికి ఇద్దరు కాంట్రాక్టర్స్ సీరియల్ పద్ధతిలో ఉన్నవారు టెండర్ కోడ్ చేయడం జరిగిందని, మూడో కాంట్రాక్టర్ లేనందున ఆ టెండర్ను ఓపెన్ చేయకుండా తిరిగి మూడు నెలలకు మాత్రం పిలిచారని, దీనివల్ల కూడా ఏ కాంట్రాక్టర్ టెండర్ వేయుటకు ముందుకు రావడం లేదని, కాబట్టి తిరిగి ఇప్పుడు జనరల్ గా కాంట్రాక్టు పిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, నాగరాజు, మోహన్, రాకేష్, రాజసాయి, రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్

**సూర్య, సెంటినరీకాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ అధికారిగా జంగేటి రాజశేఖర్ ఆధ్వర్యంలో నూతనంగా బదిలీపై వచ్చి ఓసీపీ-1 ప్రాజెక్ట్ అధికారిగా ప్రవీణ్ వి ఫాటింగ్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి మాజీ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ డా.జక్కుల దామోదర్ రావు శుభాకాంక్షలు తెలియచేసి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ ఏ.ఉదయ్ భాస్కర్, కాలరీ మేనేజర్ రావుల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజ గౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 43 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**సూర్య పెగడపల్లి**



వరి ధాన్యం కొనుగోళ్లు వేగంవంతం చేయాలని మర్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని మద్దులపల్లిలో సహకార సంఘం, ఐకేపీ కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తేమ శాతం వచ్చిన ధాన్యంను వెంట వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని, గన్నీ సంచుల కొరత లేకుండా చూడటంతో పాటు, తూకం వేగంగా జరిగేందుకు హమాలీల సంఖ్యను పెంచాలని నిర్వాహకులకు సూచించారు.వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని, కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాములుగౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, డైరెక్టర్లు విజయభాస్కర్, కిషన్, మహేష్, తిరుపతి, నాయకులు బలరాంరెడ్డి, తిరుపతి, రమేశ్, సమ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణంలో సోమవారం రోజున కోరుట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంత రాజం ఆధ్వర్యంలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజం,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపఅధ్యక్షులు ముక్కెర రాజేష్,చిట్యాల సందీప్ ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు, వెంకటేశ్వర దేవాలయం డైరెక్టర్ దివాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,కొంతం నవీన్, సాయి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి అందెశ్రీకి నివాళులర్పించిన భారత సురక్ష సమితి

**సూర్య జగిత్యాల టౌన్**

ప్రజా కవి అందేశ్రీకి భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాలలోని తహశీల్దార్ చౌరస్తా వద్ద సోమవారం ఘన నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ప్రజాకవి ప్రకృతి కవిగా పేరుపొందిన డా, అందెశ్రీ మరణం సాహితీ లోకానికి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. చదువు లేకపోయినా గౌరవ డాక్టరేట్ పొందటమే కాక తన పాటల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చిన కవి అని కొనియాడారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చి ఒక గొప్ప రచయితగా ఎదిగిన ఆయన జీవన ప్రస్థానం నేటితనానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కినపెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, ఎడమల వెంకట్ రెడ్డి, వేముల పోచామల్లు, సత్యనారాయణ, బండారి మల్లికార్జున్, తునికి అంజన్న, విఠల్, నారెందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సోలార్ ప్లాంట్ వద్ద వెలిసిన దుర్గాదేవి విగ్రహం

## - ప్రత్యేక పూజలు చేసిన కందుల సంధ్యారాణి

**సూర్య-గోదావరిఖని:**
ఇక్కడి ఎన్టీపీసీ ప్రాంతంలోని సోలార్ ప్లాంట్ సమీపంలో అష్టభుజాలతో సింహ వాహిని దుర్గాదేవి విగ్రహాన్ని సోమవారం స్థానికులు చూశారు. సోలార్ ప్లాంట్ పక్కన స్థలంలో దుర్గ అమ్మవారి విగ్రహం బయటపడిందని విషయం ఒక్కసారిగా దావనంలా వ్యాపించింది. విషయం తెలుసుకున్న హిందూ వాహిని ప్రతినిధులు విగ్రహం వద్దకు చేరుకొని అర్చకులు సతీష్ శాస్త్రి తో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని పాలతో సంప్రోక్షణ చేసి, పసుపు కుంకుమలను



సమర్పించి ప్రత్యేక హారతులను ఇచ్చి కొబ్బరికాయలు కొట్టారు. అమ్మవారు వెలిసిన విషయం తెలుసుకున్న బీజేపీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి సైతం అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ అష్టభుజాలతో సింహ వాహినిపై దుర్గ దేవి అమ్మవారు వెలిసిన తీరు గొప్ప విషయమని, అమ్మవారి కరుణాకటాక్షాలు రామగుండం ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. పూజా కార్యక్రమాల్లో హిందూ వాహిని శ్రేణులు కాంతాల సంతోష్ రెడ్డి, గోలివాడ శ్రీకాంత్, మిట్టపల్లి సతీష్ కుమార్, రవీందర్, సదానందం, బాబు, సాయి, మిన్ను, సంపత్, శివ, విక్కి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

## - లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి -ఎస్సై నరేష్ రెడ్డి

**సూర్య,చొప్పదండి**



ఈ నెల 15 శనివారం జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమ వారం మీడియాతో ఎస్సై మాట్లాడుతూ రాజీపడదగిన కేసుల్లో ఇరువర్గాల మధ్య పరస్పర అవగాహనతో పరిష్కారం కనుక్కోవడం వల్ల సమయం, ధనం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. రాజీ ద్వారా అందరికీ న్యాయం త్వరగా లభిస్తుందని పేర్కొన్నారు.ఏయే కేసులు రాజీకి అనువో తెలుసుకోండి, ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబ పరమైన విభే దాలు, మోటార్ వాహన నిబంధనల ఉల్లంఘన, డ్రంకన్ డ్రైవ్, విద్యుత్ చౌర్యం, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్ వంటి కేసులు రాజీపడదగినవని ఆయన వివరించారు.చిన్న చిన్న తగాదాలపై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేయకుండా, లోక్ అదాలత్ ద్వారా పరస్పర రాజీ చేసుకుని సమస్యలకు పరిష్కారం చూపాలని ఎస్సై సూచించారు.పోలీసు సిబ్బంది కౌన్సిలింగ్ నిర్వహించనున్నారని తెలిపారు.

# అందెశ్రీ అకాల మరణం తెలంగాణ సాహిత్యానికి తీరనిలోటు

## - కామారెడ్డి కళాకారులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



సహజ కవి వాగ్గేయ కారుడు తెలుగుజాతి అస్తిత్వ పతాక జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందెశ్రీ అకాల మరణం తెలంగాణ సాంస్కృతిక లోకానికి తీరని లోటని తెలంగాణ రచయితల సంఘం కామారెడ్డి జిల్లా శాఖ సంతాపం తెలియ చేసింది.ఈ సంతాపసభలో తెలంగాణ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి శంకరయ్య మాట్లాడుతూ మాయమైపోతున్నాడమ్మా మనిషన్నవాడు అంటూ మనిషిలోని మానవత్వాన్ని తట్టి లేపిన మట్టికవి. సిద్దిపేట జిల్లా రేబర్తిలో 1961 జులై 18నజన్మించాడు. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయి చదువు సంధ్య లేక జీవనోపాధి కోసం గొడ్ల కాపరిగా,కూలి పని చేస్తూ గడిపిన అందెశ్రీ (అందె ఎల్లయ్య) బడిలో పాఠాలు నేర్చుకున్న,జానపద పాటలు పాడుకుంటు సినిమాలకు పాటలు రాసిన గొప్పపాటల సృష్టికర్త. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొని ప్రజలను చైతన్యపరిచిన ఉద్యమకర్తని అన్నారు. తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు రుద్రంగి రమేష్ మాట్లాడుతూ ఏ భేషజాలులేని తెలంగాణ భావజాలం ఉన్న అచ్చమైన స్వచ్ఛమైన కవి .పాట గాని కవిత్వం గాని రాశాను అంటే వినిపించు అని చెప్పి అందులో ఉన్న మంచిని ప్రోత్సహిస్తూ దోషాలను సరిచేస్తూ ఎలా రాయాలో తెలియజేసి ఎందరో యువ రచయితల వెన్నుతట్టిన మనలాంటి కవి అందెశ్రీ మరణం తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటన్నారు ముఖ్యంగా కామారెడ్డి జిల్లాతో గాఢానుబంధం ఉన్న మనసున్న ఆత్మీయ కవి అందెశ్రీకి ఘన నివాళి అర్పిస్తున్నామని అన్నారు . తెరసం జిల్లా ప్రధాన కార్యదర్శి సుప్పని సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ తల్లి ఒక గొప్ప పుత్రుడిని కోల్పోయిందని అన్నారు. ఈ సంతాప సభలో రాష్ట్ర బాధ్యులు మోత్కూరి అశోక్ కుమార్ ,సిహెచ్ ప్రకాష్, జిల్లా బాధ్యులు సిరిగాద శంకర్, తగిరంచ నరసింహారెడ్డి ,చలపతి, పూర్ణచంద్రరావు, మారుతి, హిరణ్మయి, వడ్లరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 42% బిసి రిజర్వేషన్ లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలి

## - బిఎల్‌పి రాష్ట్ర కార్యదర్శి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలని బిఎల్ పి,పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు దర్నా నిర్వహించారు. బిసిలకు 42% విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు)బిఎల్పి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు సోమవారం రోజున బిఎల్ పి కామారెడ్డి జిల్లా కమిటి, ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దర్నా చేసి కలెక్టర్ అందుబాటులో లేనందున %జీఇ%,కి వినతిపత్రం అందజేసినారు.,ఈ విషయం కేంద్ర ప్రభుత్వానికి వినతి పత్రాన్ని పంపి చాలని విజ్ఞప్తి చేశారు.బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి అనంతరం బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, నాగారపు యెల్లయ్య, జిల్లా కార్యదర్శి, వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ 2025లో బిసి కులాల ప్రజలకు విద్య,ఉద్యోగ, స్థానిక సంస్థల్లో42% రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో బిల్లులను ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ లకు పంపి7 నెలల అవుతున్న కేంద్ర ప్రభుత్వం వద్ద గత 7 నెలలుగా పెండింగ్ లోనే ఉన్నదన్నారు.ఈ నేపథ్యంలో రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిసి బిల్లులను 9వ షెడ్యూల్ లో చేర్చుందకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బహుజన లెఫ్ట్ పార్టీ- బిఎల్ పి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ లకు ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఈ కింద పేర్కొన్న విధంగా డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని పంపాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా నాయకులు ,స్వామి, గంగాధర్, గంగమణి, స్వప్న, లక్ష్మి, చిన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు...

# విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో అమ్మ వర్లకు బోనాలు

**సూర్య బీబీపేట**



మండల కేంద్రంలోని శ్రీ కాళికాదేవి సమేత కమటేశ్వర స్వామి సహిత, శ్రీ గోవిందాంబా సహిత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి పంచమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బీబీపేట విశ్వకర్మ సభ్యులు మాట్లాడుతూ ,తేదీ 8వ తేదీ నుండి 10 తేదీ వరకు పంచమా వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పంచమా వార్షికోత్సవంలో భాగంగా మూడవ రోజున ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని ఉదయం 10 గంటలకు గ్రామంలోని పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాలు తీయడంతోపాటు, సాయంత్రం నాలుగు గంటలకు కాళికాదేవి అమ్మవారికి బోనాలను విశ్వకర్మ మహిళలు సమర్పించారని విశ్వకర్మ సంఘ సభ్యులు తెలిపారు. బోనాల కార్యక్రమానంతరం అమ్మవారికి పోసిన ఒడిబియ్యాన్ని అన్న ప్రసాదంగా విశ్వకర్మ సభ్యులతోపాటు, గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడవ రోజున శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తోపాటు, కాళికామాత అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించామని గత మూడు రోజులపాటు నిర్వహించిన పంచమ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయని ఈ ఉత్సవాలకు సహకరించిన విశ్వకర్మ సభ్యులకు, బీబీపేట గ్రామ పుర ప్రముఖులకు, గ్రామ ప్రజలకు, విశ్వకర్మ సంఘం బీబీపేట తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పంచమ వార్షికమహోత్సవాల కార్యక్రమాలను పూజారి పూర్ణాచారి పంతులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాస్టర్స్ మండల కమిటీ ఎన్నిక

## - అధ్యక్షులుగా రెవరెండ్ ఫాధర్ రాజు ఎన్నిక

## - ఉపాధ్యక్షుడిగా ఇస్సాకు, కార్యదర్శిగా విజయ్ కుమార్

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల పాస్టర్ కమిటీ మండల సమావేశంను సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాత కమిటీని రద్దు చేసి,నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన నూతన కమిటీ అధ్యక్షులుగా రెవరెండ్ ఫాధర్ కే రాజు,వైస్ ప్రెసిడెంట్ గా బి ఇస్సాకు,కార్యదర్శి గా ఎస్ విజయ్ కుమార్,జనరల్ సెక్రటరీ గా ఏ ఆదిత్య,ట్రెజరర్ గా ఆశీర్వాదం,గౌరవ అధ్యక్షులుగా శాంసన్ రాజు,గౌరవ సలహాదారులు గా ప్రభుదాస్ లను ఎన్నుకున్నట్లు చెప్పారు.ఎన్నికైన నూతన కమిటీకి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేస్తూ,సంఘం అభివృద్ధికి నిరంతర కృషి చేయాలని తెలిపారు.పాస్టర్ ప్రభుదాస్ సంఘం సభ్యులకు ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా కలిసికట్టుగా పరిష్కరించుకుందామని తెలిపారు.ఈ సమావేశంలో శాంసన్ రాజు,ప్రభుదాస్,ప్రభు కుమార్,ఇస్సాకు,ఆశీర్వాదం,రాజు, పౌలు,విజయ్ కుమార్,జీవరత్నం,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా కరపత్రాన్ని ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**



ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ సహకారంతో బ్లూ ఓషన్ కంపెనీ నిర్వహించనున్న మహిళలకు మెగా జాబ్ మేళా కరపత్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. 10వ తరగతి విద్యార్హత తో ,18 నుండి 35 వయస్సు కలిగి ఉన్న మహి ళలు అర్హులని,హైదరాబాద్ లో 18 వేల నెల వారి వేతనం తో జాబ్ ఇవ్వబడునని ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.నవంబర్ 14 శుక్రవారం జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపం లోఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ తుమ్మల సదాశివ రెడ్డి,నాయకులు గిరి నాగభూషణం,కోల శ్రీనివాస్,వినుగు మల్లారెడ్డి, గన్నె రాజిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,నారాయణ రెడ్డి,బాల ముకుందం, శ్రీనివాస్ రావు,మహేంద్రబాబు, జంబర్తి శంకర్,చాంద్ పాషా పాల్గొన్నారు.

# వేధిస్తే ఈ నెంబర్ కు ఫోన్ చేయండి.

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెదిర గ్రామంలో సోమవారం షి టీం పోలీసులు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలు మహిళలు ఎవరైనా వేధింపులకు గురైతే తక్షణమే టీంలను సంప్రదించాలని వారు కోరారు. 8712670759 నెంబర్కు సంప్రదించాలని ఫోన్ ద్వారా కానీ వాట్సాప్ మెసేజ్ ద్వారా కానీ ఫిర్యాదు చేయవచ్చని షీ టీం పోలీసులు తెలిపారు..

# ఎల్‌ఓసి మంజూరుకు కృషి...

## - ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య కోరుట్ల టౌన్..**

కోరుట్ల పట్టణానికి చెందిన నామతాబాద్ పుష్ప అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు తెలియజేయగా ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిమ్స్ హాస్పిటల్ లోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2 లక్షల 75 వేల రూపాయల ఎల్ఓసిని వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేయించారు.అందుకు సంబంధించిన విలువ సునీల్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఇట్టి ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్లకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.